Follow: @ANNTELUGU

20-02-2025

# మహా పత్రిక

ANN తెలుగు

గురువారం, హైదరాబాద్ సంపుటి- 22 సంచిక- 80 పేజీలు-08 వెల-రూ.6

PUBLISHED FROM HYDERABAD | TIRUPATI REGISTERED NUMBER: APTEL/2003/09316 WWW.EPAPER.MAHAADAILY.COM


టాప్ న్యూస్

## కాంగ్రెస్ నాయకులు హిందువులేనా?



- కేంద్ర మంత్రి బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు
- మాల వేసుకున్న వారికి వెసులుబాటు ఎందుకులేదు?

03

## మాకు అధికారమే పరమావధి కాదు



- బీఆర్ఎస్ రజతోత్సవం ప్రజా ఉత్సవం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

03

## దేవుడి పేరుతో ఓట్లడగడమా?



- ఎన్నికలు వచ్చిన ప్రతిసారి బీజేపీకి పరిపాటిగా మారింది
- బీజేపీ, బీఆర్ఎస్ మధ్య చీకటి ఒప్పందం
- అందువల్లే ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ పరోక్ష మద్దతు
- టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ఫైర్

03



## ఢిల్లీ ముఖ్యమంత్రిగా రేఖా గుప్తా

### ఉత్కంఠకు తెర.. నేడు ప్రమాణస్వీకారం

**ఢిల్లీ, మహా:** ఢిల్లీ ముఖ్యమంత్రిగా రేఖా గుప్తాను ఎమ్మెల్యేలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బిజెపి హైకమాండ్ గత కొద్దిరోజులుగా ఏర్పడ్డ ఉత్కంఠకు తెరదించింది. గురువారం మధ్యాహ్నం 12.35 గంటలకు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 70 అసెంబ్లీ స్థానాల్లో 48 చోట్ల బీజేపీ విజయం సాధించింది. ఆమ్ ఆద్మీ పార్టీ కేవలం 22 స్థానాలకే పరిమితమైంది.

వివరాలు 2లో



సీఈసీగా బాధ్యతలు స్వీకరించిన

## జ్ఞానేష్ కుమార్

- కేరళ క్యాడర్‌కు చెందిన 1988 బ్యాచ్ ఐఏఎస్ అధికారి
- 370 రద్దుకు పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన బిల్లును రూపొందించడంలో కీలక పాత్ర

వివరాలు 2లో



ఆదిలాబాద్ పట్టణంలో ఘనంగా

## శివాజీ జయంతి వేడుకలు

- డప్పుచప్పుళ్ల నడుమ ప్రధాన కూడళ్లగుండా భారీ శోభాయాత్రలు
- ర్యాలీలో పాల్గొన్న కంది శ్రీనివాస రెడ్డి
- కేఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మజ్జిగ వితరణ చేసిన కంది శ్రీనివాసరెడ్డి

వివరాలు 5లో



# వంద శాతం మళ్లీ అధికారంలోకి వస్తాం

## కేసీఆర్ ధీమా

### రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైంది

- బీఆర్ఎస్ పని అయిపోయిందని లీడర్లే ప్రచారం చేసిండ్రు
- ఒక్కసారి ఓటమికే కొట్టుకుపోయే పార్టీ కాదు
- అయోమయంలోనే పదిమంది ఎమ్మెల్యేలు పోయిండ్రు
- కొందరు లీడర్లు ఇంకా యాక్టివ్ కావట్లే అధికారం ఉన్నపుడు అనుభవించిండ్రు
- ఏడాది పొడవునా సిల్వర్ జూబ్లీ ఉత్సవాలు
- హరీష్‌కు కమిటీల ఏర్పాటు బాధ్యత.. మహిళా కమిటీలు కూడా వేస్తం
- ఏప్రిల్ 10న హైదరాబాద్‌లో బీఆర్ఎస్ ప్లీనరీ.. 27న బహిరంగసభ
- పార్టీ మారిన ఎమ్మెల్యేల స్థానాల్లో ఉప ఎన్నికలు ఖాయం

**హైదరాబాద్, మహా :**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని, ప్రజల కోసం పోరాటాలు చేయాలని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. తెలంగాణ భవన్‌లో కేసీఆర్ అధ్యక్షతన ఆ పార్టీ విస్తృత స్థాయి కార్యకవర్గ సమావేశం జరిగింది. పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకల కార్యక్రమాల నిర్వహణ, సభ్యత్వ నమోదు, సంస్థాగత కమిటీలు, ప్లీనరీ అంశాలపై చర్చించారు. పార్టీ ఆవిర్భావం మొదలు ఇప్పటి వరకు సుదీర్ఘ ప్రస్థానంపై కేసీఆర్ మాట్లాడారు. ఉద్యమం, తెలంగాణ అభివృద్ధి కోసం చేసిన కృషిని వివరించారు. ''బీఆర్ఎస్ మాత్రమే తెలంగాణ కోసం పోరాడగలదు. ప్రజల కష్టాలు బీఆర్ఎస్ కు మాత్రమే తెలుసు. వంద శాతం మళ్లీ అధికారంలోకి వస్తాం. పోరాడి సాధించుకున్న తెలంగాణ మళ్లీ వెనక్కిపోతోంది. పాతికేళ్ల స్ఫూర్తితో మళ్లీ తెలంగాణను నిలబెట్టుకునేందుకు పోరాడాలి.''ఏడాది పొడవునా పార్టీ రజతోత్సవ కార్యక్రమాలు నిర్వహించాలి. ఏప్రిల్ 10న హైదరాబాద్‌లో బీఆర్ఎస్ ప్లీనరీ , రజతోత్సవ కార్యక్రమాల కోసం సబ్ కమిటీలు ఏర్పాటు చేయాలి. పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడంపై ఇక నుంచి దృష్టి సారిస్తాం. ఏప్రిల్ 27న భారీ బహిరంగ సభ ఉంటుంది. ఏప్రిల్ 10 నుంచి 27 వరకు సభ్యత్వ నమోదు. ఆ తర్వాత సంస్థాగత కమిటీల ఏర్పాటు. అక్టోబరు, నవంబర్‌లో పార్టీ అధ్యక్షత ఎన్నిక. పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయి. స్థానిక ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం అందరూ కష్టపడాలి. ఒక్కసారి ఓటమికే కొట్టుకుపోయే పార్టీ కాదు భారాస. ఎన్నో ఒడిదొడుకులు ఎదుర్కొని రాష్ట్రాన్ని సాధించిన పార్టీ. ఎమ్మెల్యేలు పార్టీ మారిన 10 స్థానాల్లో ఉప ఎన్నికలు ఖాయం. ప్రజల్లో ప్రభుత్వం గ్రాఫ్ పడిపోతోంది.. ఇక లేవదు. పార్టీని గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకూ పటిష్ఠంగా నిర్మించాలి. పార్టీ, ప్రజల శాశ్వత విజయం కోసం పనిచేయాలి'' అని కేసీఆర్ సూచించారు.

మిగతా 2లో



అధికారంలోకి వస్తామన్నది

## కేసీఆర్ పగటికల

### కేసీఆర్ సీజనల్ పొలిటీషియన్

- 14 నెలల నుంచి అజ్ఞాతంలో ఉన్న వ్యక్తికి అభివృద్ధి ఎలా కనబడుతుంది ?
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

వివరాలు 2లో



## కేసీఆర్ వ్యాఖ్యల్లో అసహనం

- మంత్రి పొన్నం ఫైర్
- కేంద్రం ఒత్తిడి తెచ్చేందుకు కేసీఆర్ కలిసి రావాలి

వివరాలు 2లో



## ఎల్ఆర్ఎస్‌పై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం

### గత నాలుగేళ్లుగా ప్లాట్లు కొనుగోలు చేసిన వారికీ అవకాశం

**హైదరాబాద్, మహా:** గత నాలుగేళ్లుగా ప్లాట్లు కొనుగోలు చేసిన వారికి క్రమబద్ధీకరణకు అవకాశం ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఎల్ఆర్ఎస్ పై ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ బాబు బుధవారం సమీక్ష నిర్వహించారు. అనధికార లేఔట్లలోని ప్లాట్లను క్రమబద్ధీకరించేందుకు తెచ్చిన ఎల్ఆర్ఎస్‌ను మరింత పకడ్బందీగా అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. గత నాలుగేళ్లుగా ప్లాట్లు కొనుగోలు చేసిన వారికి కూడా క్రమబద్ధీకరణకు అవకాశమివ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. పది శాతం ప్లాట్లు రిజిస్టరైన లేఔట్లలో మిగిలిన ప్లాట్లను కూడా క్రమబద్ధీకరించుకోవడానికి అవకాశమివ్వాలని నిర్ణయించింది. నిషేధిత జాబితాలోని భూముల పట్ల అప్రమత్తంగా ఉండాలని మంత్రులు సూచించారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల వద్ద చెల్లింపులు జరిపి ప్లాట్లను రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు.



02

## చంద్రబాబు నీ పోలీస్ సెక్యూరిటీ తగ్గించేస్తా..

### మాజీ సీఎం జగన్ హెచ్చరిక.. గుంటూరు మిర్చియార్డులో గరంగరం

రైతుల సమస్యలను పట్టించుకోని చంద్రబాబు



## తెలంగాణకు రూ.231.75 కోట్లు

ఆంధ్రప్రదేశ్‌కు రూ.608.08 కోట్లు

వరదలపై ఆర్థిక సాయం ప్రకటించిన కేంద్రం

02

## ఎమ్మెల్సీ ఎన్నికలో గెలిచి తీరాలి

### ప్రతి ఒక్కరూ ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవాలి

కాంగ్రెస్ ప్రగతిని యువతకు వివరించాలి

జూమ్ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి, ఇన్ ఛార్జి మీనాక్షి నటరాజన్



**హైదరాబాద్, మహా:** కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన ఏడాది కాలంలో ఇచ్చిన హామీలు నిలబెట్టుకుంటూనే అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ జూమ్ సమావేశం జరిగింది.

మిగతా 3లో

## హైదరాబాద్‌లో 72వ మిస్ వరల్డ్ పోటీలు

### మిస్ వరల్డ్ ఫెస్టివల్‌లో 120కిపైగా దేశాలు

- మే 7 నుంచి ఈ అందాల పోటీలు
- ప్రకటించిన సీఈఓ జూలియా మోర్లీ
- తెలంగాణలో మిస్ వరల్డ్ పోటీలను స్వాగతిస్తున్నాం- స్మితా సభర్వాల్



వివరాలు 3లో




## ఫోన్ ట్యాపింగ్ కేసుపై హైకోర్టు స్టే

### మాజీమంత్రి హరీష్ రావుకు బిగ్ రిలీఫ్

తదుపరి విచారణ మార్చి 3వ తేదీకి వాయిదా

వివరాలు 2లో





# వంద శాతం మళ్లీ అధికారంలోకి వస్తాం

(మొదటిపేజీ తరువాయి)

ఎపుడూ ప్రజల్లో ఉండాలని, ప్రజా సమస్యలపై పోరాడాలని కేసీఆర్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇంత త్వరగా ఫెయిలైతదనుకోలేదని, అధికారులతో పని చేయించుకోలేకపోతున్నారని కేసీఆర్ విమర్శలు గుప్పించారు. కొందరు లీడర్లు లోక్ సభ ఫలితాల తర్వాత పనైపోయిందని ప్రచారం చేశారని, ఆ కన్ఫ్యూజన్ తోనే పదిమంది ఎమ్మెల్యేలు పోయారన్నారు. ఒక్క ఓటమితో పోయే పార్టీ బీఆర్ఎస్ కాదని, మల్ల అధికారంలోకి వస్తామన్నారు. త్వరలో అన్నిస్థాయిల్లో కమిటీల ఏర్పాటుకు నిర్ణయించారు. రెండు గంటల పాటు సాగిన భేటీకి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీమంత్రి హరీష్‌రావు, కవిత తో పాటు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లా అధ్యక్షులు , ముఖ్యనేతలు పాల్గొన్నారు. కేసీఆర్ రాక సందర్భంగా తెలంగాణ భవన్ కు పెద్ద ఎత్తున కార్యకర్తలు తరలివచ్చారు.



### పాస్‌పోర్టు కార్యాలయానికి కేసీఆర్

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఉదయం ఎర్రవల్లి నుంచి బయలుదేరి నేరుగా సికింద్రాబాద్ పాస్‌పోర్టు కార్యాలయానికి వచ్చారు. తన పాస్‌పోర్టును రెన్యువల్ చేయించుకున్నారు. అనంతరం 7 నెలల విరామం తరువాత బీఆర్ఎస్ పార్టీ కార్యాలయానికి ఆయన చేరుకున్నారు. బీఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్నారు.

# చంద్రబాబు నీ పోలీస్ సెక్యూరిటీ తగ్గించేస్తా..

## మాజీ సీఎం జగన్ హెచ్చరిక.. గుంటూరు మిర్చియార్డులో గరంగరం

### రైతుల సమస్యలను పట్టించుకోని చంద్రబాబు



**గుంటూరు. మహా:** ముఖ్యమంత్రి చంద్రబాబుపై మాజీ సీఎం జగన్ ఫైర్ అయ్యారు. గుంటూరు మిర్చియార్డులో రైతులను పరామర్శించేందుకు వెళ్లిన తనకు సెక్యూరిటీ ఇవ్వకపోవడంపై జగన్ మండిపడ్డారు. ఎళ్లకాలం టీడీపీ కూటమి అధికారంలో ఉండదని, తాము అధికారంలోకి వచ్చాక చంద్రబాబు సెక్యూరిటీ తగ్గించేస్తానని హెచ్చరించారు. మిర్చిరైతులకు గిట్టుబాటు ధర కల్పించడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని జగన్ ఆరోపించారు. గుంటూరు మిర్చియార్డులో రైతులతో మాట్లాడిన జగన్.. అనేక విషయాలపై వైసీపీ ప్రభుత్వానికి కూటమి సర్కారుకు మధ్య తేడాను వివరించారు. గుంటూరు మిర్చియార్డులో మాజీ ముఖ్యమంత్రి జగన్ రైతులను పరామర్శించారు. అయితే మాజీ ముఖ్యమంత్రిగా ఉన్న తనకు సరైన సెక్యూరిటీ ఇవ్వలేదని ప్రభుత్వ తీరుపై నిరసన తెలిపారు. తన పర్యటనలో పోలీసులు ఎక్కడా కనిపించలేదని, భద్రతా వైఫల్యం స్పష్టంగా కనిపించిందని, ప్రభుత్వం కావాలనే తన సెక్యూరిటీపై నిర్లక్ష్యం చేస్తోందని మాజీ సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా రైతుల సమస్యలను పట్టించుకోని చంద్రబాబు ప్రభుత్వం తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సివుంటుందని కూడా హెచ్చరించారు. తమ ప్రభుత్వంలో క్వింటా మిర్చికి రూ.21 వేల నుంచి రూ.27 వేల ధర పలికేదని గుర్తు చేశారు. కేవలం ఏడాది సమయంలోనే ధర సగానికి సగం పడిపోయిందని, ప్రస్తుతం క్వింటా మిర్చికి రూ.12 వేలు మాత్రమే పలుకుతోందని చెప్పారు. మరోవైపు పంట దిగుబడి తగ్గిపోవడం, సాగు వ్యయం పెరిగిపోవడం వల్ల రైతులు అనేక విధాలుగా నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వంలో ఆర్బీకే విధానం ద్వారా రైతులకు మెరుగైన సౌకర్యాలు అందజేశామని, ప్రస్తుతం ఆ వ్యవస్థను నిర్వీర్యం చేయడం వల్ల దళారులు పెరిగిపోయారని ఆరోపించారు. ఎరువులు, విత్తనాలను బ్లాక్ చేస్తున్నారని, ప్రైవేటు వ్యాపారులు రైతులను దోచుకుంటున్నారని, ప్రభుత్వం రైతుల సమస్యలపై నిర్లక్ష్యం వహిస్తోందని విమర్శించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నివాసానికి, సచివాలయానికి దగ్గరలోనే మిర్చియార్డు ఉన్నా రైతుల సమస్యలను ఇబ్బందులను చూడటానికి రాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ వస్తున్నారని తెలిసి గుంటూరు మిర్చియార్డుకు వేలాదిగా ఆయన అభిమానులు తరలివచ్చారు. దాదాపు తొమ్మిది నెలలు తర్వాత జగన్ సమస్యలపై పోరాటానికి ప్రజల్లోకి రావడం, ప్రజలు కూడా పెద్ద సంఖ్యలో తరలిరావడం ప్రభుత్వం కూడా అలర్ట్ అయింది.



## సీఈసీగా బాధ్యతలు స్వీకరించిన జ్ఞానేష్ కుమార్

- కేరళ క్యాడర్‌కు చెందిన 1988 బ్యాచ్ ఐఏఎస్ అధికారి
- 370 రద్దు కోసం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన బిల్లును రూపొందించడంలో కీలక పాత్ర

**మహా:** భారత ఎన్నికల సంఘం నూతన సారథిగా జ్ఞానేశ్ కుమార్ బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుత సీఈసీ రాజీవ్ కుమార్ మంగళవారం పదవీ విరమణ చేసిన విషయం తెలిసిందే. ఆయన స్థానంలో కొత్త సీఈసీగా జ్ఞనేశ్ కుమార్ ఇవాళ బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. దేశ నిర్మాణానికి మొదటి అడుగు ఓటేనని అన్నారు. 18ఏళ్లు నిండిన ప్రతి భారతీయుడూ ఓటరుగా మారాలని పిలుపునిచ్చారు. 'దేశ నిర్మాణంలో మొదటి అడుగు ఓటు వేయడమే. అందువల్ల 18 సంవత్సరాలు నిండిన ప్రతి భారతీయ పౌరుడు ఓటరుగా మారాలి. ఓటర్లు ఎన్నికల్లో తప్పకుండా ఓటు వేయాలి' అని అన్నారు. జ్ఞానేశ్ కుమార్.. కేరళ క్యాడర్‌కు చెందిన 1988 బ్యాచ్ ఐఏఎస్ అధికారి. ప్రస్తుతం ఆయన వయసు 61 ఏండ్లు. 2019లో కశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తినిచ్చే ఆర్టికల్ 370ని రద్దు చేసిన సందర్భంలో ఆయన హోంమంత్రిత్వ శాఖలో (కశ్మీర్ డివిజన్) సేవలు అందించారు. 370 రద్దు కోసం పార్లమెంట్ లో ప్రవేశపెట్టిన బిల్లును రూపొందించడంలో కీలక పాత్ర పోషించారు. ప్రస్తుతం కేంద్ర హోంమంత్రి అమిత్‌షాకు అత్యంత సన్నిహితుడైన జ్ఞానేశ్.. హోం శాఖలో సంయుక్త కార్యదర్శిగా గతేడాది జనవరి 31న రిటైర్డ్ అయ్యారు. ఆ తర్వాత అదే ఏడాది మార్చిలో ఎన్నికల కమిషనర్ (ఈసీ)గా నియమితులయ్యారు.

## అధికారంలోకి వస్తామన్నది కేసీఆర్ పగటికల

### కేసీఆర్ సీజనల్ పొలిటీషియన్

14 నెలల నుంచి అజ్ఞాతంలో ఉన్న వ్యక్తికి అభివృద్ధి ఎలా కనబడుతుంది ?

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**మహా:** ఉట్టికి ఎగరలేనమ్మ స్వర్గానికి ఎగిరిందన్నట్లు ఫాంహౌస్ దాటని దొరవారు అధికారంపై పగటికలలు కంటున్నారని రెవెన్యూ , హౌసింగ్ ,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఎద్దేవా చేశారు. అధికారం కోల్పోగానే తనకు పదేళ్లు అధికారం కట్టబెట్టిన ప్రజలను మరిచి అజ్ఞాతంలోకి వెళ్లిన కేసీఆర్ 14 నెలలుగా కాంగ్రెస్ పాలనలో జరుగుతున్న అభివృద్ధి ఏ విధంగా కనబడుతుందన్నారు. కేసీఆర్ ఒక సీజనల్ పొలిటీషియన్ , ఎన్నికలప్పుడు మాత్రమే ఆయనకు ప్రజలు గుర్తుకొస్తారు. 14 నెలల నుంచి ఫాంహౌస్ దాటని ఆయన స్థానిక ఎన్నికలు వస్తున్నాయని ప్రజల్లోకి వచ్చే ప్రయత్నం చేస్తున్నారని బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో వ్యాఖ్యానించారు. మేడిగడ్డ కుంగినప్పుడు గాని, రాష్ట్రంలో భారీ వర్షాలు, వరదలు వచ్చినప్పుడు గాని ఆయనకు ప్రజలు గుర్తుకురాలేదు. శాసనసభలో కీలకమైన తీర్మానాలు, కులగణన, ఎస్సీవర్గీకరణ, భూభారతి బిల్లు, తెలంగాణ ఏర్పాటులో కీలక భూమిక పోషించిన మన్మోహన్ సింగ్ సంతాప తీర్మానానికి కూడా కేసీఆర్ హాజరుకాలేదు. తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు సైతం గైర్హాజరయ్యారన్నారు. తెలంగాణ ప్రజలు కష్టపడి కేసీఆర్‌ను ప్రతిపక్షంలో కూర్చోబెడితే, ఆయన ఏనాడు ప్రజాతీర్పును గౌరవించలేదు. అసెంబ్లీ వైపు కన్నెత్తి చూడలేదు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షనేత అసెంబ్లీకి హాజరై ప్రజా సమస్యలను ప్రస్తావించాలి. కానీ కేసీఆర్ గారు తాను ప్రజలు జవాబుదారీగా లేనట్లుగా ప్రవర్తిస్తున్నారు. ఆయన అసెంబ్లీకి వస్తే ఆయన పదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని ఏవిధంగా తిరోగమనదిశలోకి తీసుకెళ్లారు, పదేళ్లలో ఆయన చేసిన నిర్వాకాలను తప్పులను ఒక్కోక్కటిగా సరిచేసుకుంటూ 14నెలల్లో తాము సాధించిన అభివృద్దిని సవివరంగా కేసీఆర్ గారి ముందుంచుతామన్నారు. కాంగ్రెస్ భవిష్యత్ గురించి కాకుండా ముందుగా కేసీఆర్ తన భవిష్యత్తు, తన పార్టీ భవిష్యత్తు గురించి ఆలోచిస్తే బాగుంటుందని హితవు పలికారు.కేసీఆర్ భవిష్యత్తుపై గత పార్లమెంటు ఎన్నికల్లో ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారు. పార్లమెంటు తీర్పే భవిష్యత్తులో ఉంటుందన్నారు. విపరీతమైన అప్పులు చేసి నెత్తిమీద మిత్తిల భారం పెట్టిపోయారు . పదేళ్లలో కేసీఆర్ చేసిన అప్పులకు తెలంగాణ సమాజం ఆయనను ఎన్నటికీ క్షమించదన్నారు. నువ్వు వద్దు, నీ పాలన వద్దూ మహాప్రభో అని తెలంగాణ ప్రజలు వదిలించుకున్నా ఇంకా వదిలేది లేదన్నట్లుగా కేసీఆర్ వ్యవహారం ఉందని మంత్రి మండి పడ్డారు.



## కేసీఆర్ వ్యాఖ్యల్లో అసహనం

### మంత్రి పొన్నం ఫైర్

#### కేంద్రం ఒత్తిడి తెచ్చేందుకు కేసీఆర్ కలిసి రావాలి

**హైదరాబాద్, మహా:** కేసీఆర్ వ్యాఖ్యల్లో అసహనం తప్ప మరొకటి లేదని, కేసీఆర్ కు ప్రజాస్వామ్యం అంటే విలువ లేదని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. బుధవారం ఆయన కేసీఆర్ సమావేశంపై ఫైర్ అయ్యారు. పాస్ పోర్ట్ ఆఫీసుకోసం బయటకొచ్చి అదే పనిగా మీటింగ్ పెట్టారని, తెలంగాణ ప్రజలు ఏ పార్టీకైనా పదేళ్ళు అధికారం ఇస్తారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నెలలోపే రెండు గ్యారంటీలను అమలుచేసిందన్నారు. కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు కేసీఆర్ కలిసి రావాలన్నారు.





## తెలంగాణకు రూ.231.75 కోట్లు

### ఆంధ్రప్రదేశ్‌కు రూ.608.08 కోట్లు

### వరదలపై ఆర్థిక సాయం ప్రకటించిన కేంద్రం

**ఢిల్లీ, మహా:** దేశంలోని వివిధ రాష్ట్రాల్లో సంభవించిన విపత్తులు, వరదలకు సంబంధించి.. కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం.. బుధవారం ఆర్థిక సహాయాన్ని ప్రకటించింది. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అధ్యక్షతన ఏర్పాటైన ఉన్నత స్థాయి కమిటీ.. దేశంలోని ఐదు రాష్ట్రాలకు అదనపు విపత్తు సాయాన్ని అందించేందుకు ఆమోదం తెలిపింది. దీంతో 2024లో నష్టపోయిన ఆ 5 రాష్ట్రాల కోసం రూ.1554.99 కోట్ల నిధులను విడుదల చేసింది. గతేడాది ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఒడిశా, నాగాలాండ్, త్రిపుర రాష్ట్రాల్లో విపత్తులు సంభవించాయి. ఇందుకుగానూ నరేంద్ర మోదీ సర్కార్ ఆయా రాష్ట్రాలకు విపత్తు సాయం అందించింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో ఆకస్మిక వరదలు సంభవించడం.. కొండచరియలు విరిగిపడటం లాంటి ప్రకృతి విపత్తులు జరిగిన ఒడిశా, నాగాలాండ్, త్రిపుర రాష్ట్రాలకు కలిపి మొత్తంగా ఈ రూ.1554.99 కోట్ల నిధులు రిలీజ్ చేసింది. తాజాగా కేంద్ర ప్రభుత్వం కేటాయించిన నిధుల్లో ఆంధ్రప్రదేశ్‌కు రూ.608.08 కోట్లు.. తెలంగాణకు రూ.231.75 కోట్లు అందనున్నాయి. భారీ వర్షాల కారణంగా గతేడాది విజయవాడ నగరం మొత్తం అతలాకుతలం అయిన సంగతి తెలిసిందే. ఇక తెలంగాణలో ఖమ్మం, ఉమ్మడి వరంగల్ జిల్లాలో భారీ వర్షాలు, వరదలు తీవ్ర నష్టాన్ని చేకూర్చాయి.



## ఫోన్ ట్యాపింగ్ కేసుపై హైకోర్టు స్టే

### మాజీమంత్రి హరీష్ రావుకు బిగ్ రిలీఫ్

### తదుపరి విచారణ మార్చి 3వ తేదీకి వాయిదా

**హైదరాబాద్, మహా:** రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో తెలంగాణ హైకోర్టు స్టే విధించింది. ఈ ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ మంత్రి, బీఆర్ఎస్ కీలక నేత హరీష్‌రావు, రాధా కిషన్‌రావులకు తెలంగాణ హైకోర్టులో భారీ ఊరట లభించింది. హరీష్ రావు, రాధా కిషన్‌రావులపై.. పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసు దర్యాప్తుపై హైకోర్టు స్టే ఇచ్చింది. తదుపరి విచారణ చేపట్టే వరకు ఈ పిటిషన్‌పై ఎలాంటి చర్యలు చేపట్టవద్దని హైకోర్టు.. పంజాగుట్ట పోలీసులకు ఆదేశాలు జారీ చేసింది. సిద్దిపేట జిల్లాకు చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి చక్రధర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు గతంలో పలు సెక్షన్ల కింద పంజాగుట్ట పోలీసులు.. హరీష్ రావు, రాధా కిషన్ రావు సహా పలువురిపై కేసు నమోదు చేశారు. ఇందులో భాగంగానే 3 రోజుల క్రితం హరీష్ రావు పీఏను పోలీసులు అరెస్ట్ చేశారు. అయితే ఈ ఫోన్ ట్యాపింగ్ కేసులో దాఖలు చేసిన ఎఫ్ఐఆర్‌ను క్వాష్ చేయాలని హరీష్ రావు, రాధాకిషన్ రావు తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఇక ఈ కేసులో హరీష్ రావు, రాధాకిషన్ రావులను అరెస్ట్ చేయవద్దని గతంలోనే హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. మరోవైపు.. ఈ కేసులో తెలంగాణ ప్రభుత్వం తరఫున వాదనలు వినిపించడం కోసం సీనియర్ లాయర్ సిద్ధార్థ లూథ్రా వస్తారని పబ్లిక్ ప్రాసిక్యూటర్ తెలిపారు. అయితే ప్రస్తుతం సిద్ధార్థ లూథ్రా మరో కేసులో బిజీగా ఉన్నందున ఈ కేసులో వాదనలు వినిపించేందుకు సమయం కావాలని హైకోర్టును ప్రభుత్వ న్యాయవాది కోరారు. దీంతో తదుపరి విచారణను మార్చి 3వ తేదీకి వాయిదా వేస్తూ తెలంగాణ హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చింది.


# ఢిల్లీ ముఖ్యమంత్రిగా రేఖా గుప్తా

(మొదటిపేజీ తరువాయి)

చాలా సంవత్సరాల తర్వాత ఢిల్లీలో అధికారంలోకి రాగా.. ముఖ్యమంత్రి పదవి కోసం కీలక నేతలు పోటీపడ్డారు. పర్వేష్ వర్మ సైతం ముఖ్యమంత్రి రేసులో నిలిచారు. సామాజిక సమీకరణలు, ఆర్ఎస్ఎస్‌తో అనుబంధం ఉన్న బినోయ్ సామాజిక వర్గానికి చెందిన రేఖ గుప్తా వైపు అధిష్టానం మొగ్గు చూపినట్లు సమాచారం. డిప్యూటీ సీఎంగా ప్రవేశ్ వర్మ, విజేంద్ర గుప్తాను ఎన్నుకోనున్నట్లు సమాచారం.

**తొలిసారి ఎమ్మెల్యేనే సీఎం**

రేఖాగుప్తా ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో షాలిమార్ బాగ్ అసెంబ్లీ స్థానం గెలుపొందారు. ఆమె గతంలో ఢిల్లీ మేయర్‌గా పోటీ చేశారు. ఢిల్లీ యూనివర్సిటీ ప్రెసిడెంట్‌గా కొనసాగారు. ఢిల్లీ పీఠంపురా కౌన్సిలర్.. ఆ తర్వాత మేయర్‌గా పని చేశారు. రేఖాగుప్తా ఎమ్మెల్యేగా ఎన్నికైన తొలిసారే ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించబోతున్నారు. గతంలో ఎమ్మెల్యేగా, ఎంపీగా పని చేసిన అనుభవం లేకపోయినా.. సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్నది. విద్యార్థి నాయకురాలిగా రాజకీయ జీవితాన్ని మొదలుపెట్టి.. సీఎం స్థాయి వరకు ఎదిగారు. విద్యార్థి దశలో ఏబీవీపీలో చురుకుగ్గా వ్యవహరించారు. పితంపుర కౌన్సిలర్‌గా, షాలీమార్ బాగ్‌బీ కార్పొరేటర్‌గా పని చేశారు. షాలీమార్ బాగ్ నియోజకవర్గం నుంచి 2015, 2020 ఎన్నికల్లో బీజేపీ నుంచి పోటీ చేసి.. ఆప్‌కు చెందిన బందనాకుమారి చేతిలో పరాజయం పాలయ్యారు. ఈ ఏడాది జరిగిన ఎన్నికల్లో బందనకుమారిని 29వేల ఓట్లకుపైగా తేడా ఓడించి అసెంబ్లీలో అడుగుపెట్టనున్నారు. రేఖా గుప్తా ప్రస్తుతం ఢిల్లీ బీజేపీ ప్రధాన కార్యదర్శిగా, బీజేపీ మహిళా మోర్చా జాతీయ ఉపాధ్యక్షురాలిగా సేవలందిస్తున్నారు. ఆమె 1974లో హర్యానాలోని జింద్ జిల్లాలోని నందగఢ్ గ్రామంలో జన్మించారు. ఆమె తండ్రి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఉద్యోగి. రేఖ కుటుంబం 1976లో ఢిల్లీకి మకాం మార్చింది. రేఖ ప్రాథమిక విద్య నుంచి ఉన్నత విద్య ఢిల్లీలోనే పూర్తి చేశారు. బాల్యంలోనే రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (RSS) విద్యార్థి విభాగం ఏబీవీపీలో చేరారు. ఢిల్లీ విశ్వవిద్యాలయంలో చదువుతున్న సమయంలో.. ఆమె దౌలత్ రామ్ కళాశాలలో కార్యదర్శి ఎన్నికల్లో గెలుపొందారు. 1995-96లో ఆమె ఢిల్లీ విశ్వవిద్యాలయ విద్యార్థి సంఘం ఎన్నికల్లో పోటీ చేసి గెలుపొందారు. రేఖగుప్తా ఎల్ఎల్‌బీ పూర్తి చేశారు. 200304లో ఆమె బీజేపీ యువ మోర్చా ఢిల్లీ యూనిట్‌లో చేరి కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టారు. 2004 నుంచి 2006 వరకు బీజేపీ యువ మోర్చా జాతీయ కార్యదర్శిగా సేవలందించారు. 2007 ఉత్తర పితంపుర కౌన్సిలర్‌గా ఎన్నికయ్యారు. 2009 వరకు డీఎంసీలో మహిళా సంక్షేమం, శిశు అభివృద్ధి కమిటీకి చైర్‌పర్సన్‌గా పని చేశారు. ఇక 2009లో ఢిల్లీ మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శిగా, 2010లో బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యురాలిగా బాధ్యతలు స్వీకరించారు. 2015, 2020 అసెంబ్లీ ఎన్నికల్లో షాలిమార్ బాగ్ స్థానం పోటీ చేసి ఓడిపోయారు.



## కాంగ్రెస్ నాయకులు
# హిందువులేనా?

**కేంద్ర మంత్రి బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు**

**మాల వేసుకున్న వారికి వెసులుబాటు ఎందుకులేదు?**



**మహా, మంచిర్యాల:** తెలంగాణలో హిందువులది బిచ్చపు బతుకైందని కేంద్ర మంత్రి బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. అసలు కాంగ్రెస్ పార్టీ నాయకులు హిందువులేనా?.. వారిలో ప్రవహిస్తుంది హిందూ రక్తమేనా? అని ప్రశ్నించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ప్రచారంలో భాగంగా బుధవారం మంచిర్యాల నియోజకవర్గంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో బండి సంజయ్ మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లిం ఉద్యోగులకు రంజాన్ సందర్భంగా సాయంత్రం నాలుగు గంటలకు ఇళ్లకు వెళ్ళవచ్చని ప్రత్యేక వెసులుబాటు ఇచ్చిందని.. అదే అయ్యప్ప మాల, శివ మాల, ఆంజనేయ స్వామి, భవానీ మాల వేసుకున్న వారికి ఎందుకు వెసులుబాటు ఇవ్వడం లేదని? బండి సంజయ్ ప్రశ్నించారు. అయ్యప్ప దీక్షా పరులైన ఉద్యోగులు సొంతంగా వంట చేసుకుని తినాలని.. వారు అందుకోసం బయటకు వెళితే ఎక్కడ ఉద్యోగాల్లో పై అధికారులు చర్యలు తీసుకుంటారేమోనన్న భయంతో పస్తులుంటున్నారని.. వారికి కూడా ముస్లింలకు ఇచ్చినట్లుగా ఎందుకు వెసులుబాటు ఇవ్వరని నిలదీశారు. కాంగ్రెస్ పాలనలో చట్టం అందరికీ సమానం కాదా? ఒక వర్గం వారికి మాత్రం ఉపశమనాలు, మినహాయింపులు ఇవ్వడం ఎంత వరకు సబబు? అని ప్రశ్నించారు. అందరినీ సమదృష్టితో చూడాల్సిన ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి ఒక వర్గమంటే ఎందుకు వివక్ష? అని విమర్శించారు.

**ప్రశ్నిస్తే మతతత్వ వాదులుగా ముద్ర**

ఈ వివక్షపై ప్రశ్నిస్తే మమ్మల్ని మతతత్వ వాదులంటారన్నారని బండి సంజయ్ వాపోయారు. తబ్లిక్ జమైతే ఇస్లాం ఉగ్రవాద ప్రేరేపిత సంస్థకు వికారాబాద్ లో సమావేశం పెట్టుకుంటే ఈ ప్రభుత్వం రెండున్నర కోట్ల రూపాయాలు ఇచ్చారని..దీనిపై కాంగ్రెస్ నాయకులు ఏం సమాధానం చెబుతారన్నారు. సూడో సెక్యులరీజం..మైనార్టీ సంతుష్టీకరణ..ఓటు బ్యాంకు రాజకీయాలతో కాంగ్రెస్ హిందువులకే కాదు.. దేశానికి కూడా ప్రమాదకరంగా మారిందని.. ఇప్పుడు కులాల పేరుతో రాజకీయానికి తెరలేపిందని విమర్శించారు.

# దేవుడి పేరుతో ఓట్లడగడమా?

**ఎన్నికలు వచ్చిన ప్రతిసారి బీజేపీకి పరిపాటిగా మారింది**

- బీజేపీ, బీఆర్ఎస్ మధ్య చీకటి ఒప్పందం
- అందువల్లే ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ పరోక్ష మద్దతు
- టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ఫైర్



**మహా, కామారెడ్డి:** ఎన్నికలు వచ్చిన ప్రతిసారి దేవుడు పేరు చెప్పి బీజేపీ ఓట్లు అడగడం పరిపాటిగా మారిందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ మండిపడ్డారు. బుధవారం కామారెడ్డి పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. ఈ రెండు పార్టీలు చీకటి ఒప్పందం చేసుకున్నాయని ఆరోపించారు. అందులో భాగంగానే పార్లమెంట్ ఎన్నికల మాదిరే ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ బీజేపీకి బీఆర్ఎస్ పరోక్షంగా మద్దతు ఇస్తుందని అన్నారు. సోషల్ మీడియాను వేదికగా చేసుకొని బీజేపీ, బీఆర్ఎస్ అసత్యాలు ప్రచారం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**కుట్రలను తిప్పికొడదాం..**

బీజేపీ, బీఆర్ఎస్ కుట్రలను తిప్పికొట్టి కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని మహేశ్ కుమార్ గౌడ్ పట్టభద్రులకు పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పదేళ్లలో 50 వేల ఉద్యోగాలు ఇస్తే.. కాంగ్రెస్ ఏడాదిలోనే 55 వేలకు పైగా ఉద్యోగాలు ఇచ్చిందని తెలిపారు. ట్యూషన్ల నుంచి మొదలైన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి ప్రయాణం విద్యాసంస్థలు నెలకొల్పి వేలమందిని విద్యావంతులను తయారు చేశారని అన్నారు. నరేందర్ రెడ్డిని గెలిపిస్తే పట్టభద్రుల సమస్యల కోసం కృషి చేస్తారని చెప్పారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికను కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకుందని తెలిపారు.

**బీజేపీ ఎంపీలను నిలదీయండి**

బడ్జెట్ లో రూపాయి తీసుకోరాని బీజేపీ ఎంపీలను నిలదీయాలని పీసీసీ చీఫ్ అన్నారు. గ్రాడ్యుయేట్ పరిధిలోని నలుగురు బీజేపీ ఎంపీలు ఉన్నా.. రాష్ట్రానికి తెచ్చిన నిధులు గుండు సున్నా అని ఎద్దేవా చేశారు. విద్యావేత్తగా నరేందర్ రెడ్డికి నాలుగు ఉమ్మడి (ఆదిలాబాద్ నిజామాబాద్ కరీంనగర్ మెదక్) జిల్లాలపై అవగాహన ఉందని, బీజేపీ అభ్యర్థికి ఇక్కడి పట్టభద్రుల సమస్యలపై అవగాహన లేదని మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. బీసీలకు ఇచ్చిన మాటకు కట్టుబడి రాహుల్ గాంధీ ఆశయం మేరకు కుల గణన సర్వే నిర్వహించామన్నారు. బీసీల కోసం చిత్త శుద్ధితో పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. బీసీలకు కాంగ్రెస్ పార్టీతోనే సామాజిక న్యాయం జరుగుతుందని తెలిపారు.

## శివాజీ జీవితం స్ఫూర్తిదాయకం

**ఛత్రపతి శివాజీకి సీఎం రేవంత్ రెడ్డి పుష్పాంజలి**



**మహా, హైదరాబాద్:** భారతదేశానికి అపారమైన సేవలు అందించిన శివాజీ మహారాజ్ వీరత్వం, పరిపాలనా నైపుణ్యం స్ఫూర్తిదాయకమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని పురస్కరించుకుని హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో బుధవారం జరిగిన ఒక కార్యక్రమంలో ఆ మహనీయుడి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ...వీరత్వం, దూరదృష్టి నాయకత్వం దేశ ఐకమత్యానికి పునాది వేసిందని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యేలు వాకాటి శ్రీహరి, బండ్ల కృష్ణమోహన్ రెడ్డి తదితరులు పాల్గొని శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. శివాజీ మహారాజ్ ధైర్య సాహసాలు, పరిపాలనా విధానాలు నేటి తరానికి మార్గదర్శకంగా ఉంటాయని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా శివాజీ మహారాజ్ ఆశయాలను కొనసాగిస్తూ ప్రజల సేవలో ప్రతి నాయకుడు పని చేయాలని నేతలు సంకల్పం వ్యక్తం చేశారు.

## మాకు అధికారమే పరమావధి కాదు


**బీఆర్ఎస్ రజతోత్సవం ప్రజా ఉత్సవం**

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**



**హైదరాబాద్, మహా:** అధికారమే పరమావధిగా పనిచేసే ఆలోచన తమకు లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. తెలంగాణ భవన్‌లో కేసీఆర్ ఆధ్యక్షతన పార్టీ విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశం అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ, బీఆర్ఎస్ రజతోత్సవం ప్రజా ఉత్సవంగా నిర్వహించాలని తమ పార్టీ నిర్ణయించిందని వెల్లడించారు. ప్రజా ఉద్యమాలు, విప్లవ పోరాటాలకు పురిటి గడ్డ మన తెలంగాణ అని ఆయన అన్నారు. తెలంగాణ పోరాటంలో ప్రాణత్యాగాల గురించి పార్టీ సమావేశంలో గుర్తు చేసుకున్నట్లు చెప్పారు. రానున్న కాలంలో పార్టీ కార్యక్రమాలపై కేసీఆర్ దిశా నిర్దేశం చేశారని ఆయన తెలిపారు. తెలంగాణ అస్తిత్వం, ప్రజల ప్రయోజనాలే తమ పార్టీకి ముఖ్యమని కేటీఆర్ స్పష్టం చేశారు. బీఆర్ఎస్ రజతోత్సవాలు ఏడాది పాటు నిర్వహించాలని సమావేశంలో నిర్ణయించామని అన్నారు.

## రేవంత్ ను దేవుడిని చేసిన
# కుమారీ ఆంటీ



**హైదరాబాద్ సిటీ, మహా:** తెలంగాణ రాజకీయాల్లో తక్కువ టైంలో రాజకీయ చాణక్యంతో మొండి ధైర్యంతో పోరాడుతూ ఎదిగిన నేత రేవంత్ రెడ్డి. ఏకంగా తెలంగాణకు ముఖ్యమంత్రిగా అందరి ఆమోదంతో నామినేట్ అయ్యారు. తన ధైర్య సాహసాలతో ఇచ్చిన వాగ్దానాలతో ప్రజాదరణ పొందారు. ఆయన్ని అభిమానించే వారి సంఖ్య కాంగ్రెస్ లో పెరుగుతోంది. అయితే, ఇటీవల ఒక ఘటన అందరి దృష్టిని ఆకర్షించింది. హైదరాబాద్ లో చిరు వ్యాపారం చేసుకునే కుమారీ ఆంటీ అనే మహిళ రేవంత్ రెడ్డిని దేవుడిలా కొలుస్తూ పూజలు చేస్తున్న ఘటన వైరల్ అయ్యింది.. హైదరాబాద్‌లో నివసించే కుమారీ ఆంటీ తనకు ఎంతో మేలు చేసిన సీఎం రేవంత్ రెడ్డిని అత్యంత ఆరాధనతో పూజించడమే కాకుండా, ఆయన ఫొటోకు అర్చనలు చేస్తూ, దీపారాధనలు నిర్వహిస్తూ వార్తల్లో నిలిచారు. ఆమె మాట్లాడుతూ.. "రేవంత్ రెడ్డి తెలంగాణ భవిష్యత్తును మార్చగల నాయకుడు. ఆయన నాయకత్వంలో ప్రజలు సుఖంగా ఉండగలరు" అంటూ చెబుతోంది..

# హైదరాబాద్‌లో 72వ మిస్ వరల్డ్ పోటీలు



**హైదరాబాద్, మహా:** ప్రపంచమంతా ఆసక్తిగా ఎదురుచూసే ప్రపంచ అందాల పోటీలకు తెలంగాణ వేదిక కానున్నది. ప్రతిష్టాత్మక మిస్ వరల్డ్ పోటీలను హైదరాబాద్‌లో నిర్వహించాలని నిర్వాహకులు నిర్ణయించారు. 72వ మిస్ వరల్డ్ పోటీలకు తెలంగాణ ఆతిథ్యం ఇవ్వనున్నది. దాదాపు నాలుగు వారాల పాటు జరిగే ఈ పోటీల ప్రారంభ, ముగింపు వేడుకలతో పాటు గ్రాండ్ ఫినాలేను సైతం హైదరాబాద్‌లోనే నిర్వహించనున్నారు. ప్రతిష్టాత్మక మిస్ వరల్డ్ ఫెస్టివల్‌లో 120కిపైగా దేశాలు పాల్గొంటాయి. బ్యూటీ విత్ ఏ పర్పస్ అనే థీమ్‌తో ఈ మిస్ వరల్డ్ పోటీలు నిర్వహించనుండగా.. దేశ విదేశాల ప్రతినిధులకు తెలంగాణ స్వాగతం పలుకబోతున్నది. మే 7 నుంచి ఈ అందాల పోటీలు జరగనున్నాయి. మే 31న గ్రాండ్ ఫినాలే నిర్వహిస్తారు. గతంలో న్యూఢిల్లీ, ముంబయి నగరాల్లో ఈ అందాల పోటీలు జరిగాయి. 71వ ఎడిషన్ ముంబయిలో నిర్వహించిన విషయం తెలిసిందే. ప్రపంచంలోనే అత్యుత్తమ మౌలిక సదుపాయాలున్న హైదరాబాద్ ఇప్పటికే పలు అంతర్జాతీయ వేడుకలకు వేదికైంది. తెలంగాణను పర్యాటకంగా ప్రపంచ పటంలో నిలబెట్టేందుకు ప్రభుత్వాలు ప్రత్యేక ప్రణాళికలు చేపట్టాయి. తెలంగాణ జరూర్ ఆనా నినాదంతో టూరిజం శాఖ దేశ విదేశీ పర్యాటకులను ఇప్పటికే ఆహ్వానిస్తుంది. గొప్ప చేనేత వారసత్వం.. అద్భుతమైన పర్యాటక ప్రదేశాలు.. అరుదైన వంటకాలు.. విభిన్నమైన కళా వారత్వం ఉన్న తెలంగాణలో మిస్ వరల్డ్ పోటీలను స్వాగతిస్తున్నామని.. మిస్ వరల్డ్ లిమిటెడ్ చైర్మన్, సీఈఓ జూలియా మోర్లీ, తెలంగాణ పర్యాటక శాఖ కార్యదర్శి స్మితా సబర్వాల్ ప్రకటించారు.

# మాజిల్లానిక్ క్లౌడ్ భారీ విస్తరణ ప్రణాళిక

**రూ.400 కోట్లు.. 3,500 ఉద్యోగాలు**



**హైదరాబాద్, మహా:** హైదరాబాద్ కేంద్రంగా ఉన్న ఐటీ సేవల సంస్థ మాజిల్లానిక్ క్లౌడ్ తెలంగాణలో భారీ ఎత్తున కార్యకలాపాలు విస్తరించేందుకు సిద్ధమవుతోంది. భవిష్యత్తు ప్రణాళికలను వివరించేందుకు కంపెనీ ఫిబ్రవరి 17న హైదరాబాద్‌లోని ఓ హోటల్‌లో ప్రెస్‌మీట్ నిర్వహించింది. ఈ కార్యక్రమంలో మాజిల్లానిక్ క్లౌడ్ సంస్థ ఎండీ, గ్లోబల్ సీఈవో జోసెఫ్ సుధీర్ తుమ్మా మాట్లాడుతూ.. మాజిల్లానిక్ క్లౌడ్ సుమారు రూ.400 కోట్లతో కంపెనీలను కొనుగోలు చేసేందుకు సిద్ధమవుతోందని చెప్పారు. ఐటీ, డ్రోన్ టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్, డెవాప్స్, ఈసర్వియలెన్స్(E Surveillance) వంటి విభాగాల్లో ఈ కొనుగోళ్లు చేపట్టనున్నట్లు వివరించారు. సంస్థ రూ.200 కోట్లతో ఒక కంపెనీని కొనుగోలు చేయనుండగా జూలై నాటికి మరో రూ.150 కోట్లతో మరో కొనుగోలును చేపట్టనున్నట్లు సుధీర్ వెల్లడించారు. వీటితో పాటు మిగిలిన మొత్తంతో మరో నాలుగైదు చిన్న కంపెనీలను చేజిక్కించుకోవాలని తాము భావిస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం కంపెనీకి చెందిన అన్ని విభాగాల్లో దాదాపు 1,600 మంది ఉద్యోగులు ఉన్నారని, వచ్చే రెండేళ్లలో అదనంగా 3,500 నియామకాలు చేపట్టడం ద్వారా మొత్తం ఉద్యోగుల సంఖ్య 5 వేలకుపైగా చేరుకుంటుందని చెప్పారు. కాగా కంపెనీ అనుబంధ సంస్థ స్కాన్ డ్రోన్ ఈ మధ్యనే కార్గోమ్యాక్స్ 200కే హెచ్‌సీ డ్రోన్‌ను ఆవిష్కరించిందని సుధీర్ తెలిపారు. ఈ డ్రోన్ 200 కిలోల వరకు పేలోడ్ సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. కాగా.. మాజిల్లానిక్ క్లౌడ్ లిమిటెడ్ ఇటీవల నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజీలో(NSE) లిస్టయిన విషయం విదితమే.

## త్వరలో అమలులోకి భూభారతి

**భూమిని నమ్ముకున్న కష్టజీవులను కంటికి రెప్పలా కాపాడుకుంటాం**

**మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



**మహా :** వీలైనంత త్వరగా భూభారతి చట్టాన్ని అమలులోకి తీసుకువస్తామని రెవెన్యూ ,హౌసింగ్ ,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. క్షుణ్ణంగా , సమగ్రంగా పరిశీలించి చిన్న చిన్న పొరపాట్లకు తావులేకుండా డ్రాఫ్ట్ భూభారతి విధివిధానాలను తయారు చేయాలని అధికారులకు సూచించారు.భూభారతి చట్టానికి సంబంధించి విధి విధానాల రూపొందించడంపై ఎంసీహెచ్ఆర్ డి.లో కలెక్టర్లు , ఇతర ఉన్నతాధికారులతో రెండు రోజులపాటు నిర్వహిస్తున్న వర్క్‌షాప్ లో రెండవ రోజు బుధవారం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, భూమి మనిషి జీవనాధారం అది కేవలం ఆస్తి మాత్రమే కాదు, రైతుల ఉపాధి, జీవితానికే పునాది అని అన్నారు. తెలంగాణలో భూమికి సంబంధించి అనేక సమస్యలున్నా, గత ప్రభుత్వ నిర్వాకం వల్ల వాటికి సరైన పరిష్కారం దొరకలేదన్నారు. గతంలో తీసుకువచ్చిన ధరణి పోర్టల్ వల్ల సమస్యలు మరింత తీవ్రమయ్యాయనీ రైతులు తమ భూములను కోల్పోవాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. తొందరపాటు నిర్ణయాలతో రెవెన్యూ వ్యవస్థను భ్రష్టు పట్టించారన్నారు. సామాన్యులకు రెవెన్యూ సేవలను గత ప్రభుత్వం దూరం చేసిందన్నారు. ఈ పరిస్థితికి పరిష్కారంగా, తెలంగాణ ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకువచ్చిందని, ఈ చట్టం రైతుల భూములకు భద్రత కల్పించడంతో పాటు, భూ రికార్డులను కచ్చితంగా పరిరక్షించడానికి రూపొందించబడిందని వివరించారు. సామాన్యులకు రెవెన్యూ సేవలు అందుబాటులోకి తేవడం , ప్రభుత్వ ఆస్తులు, భూములను పరిరక్షించడం ప్రధాన బాధ్యతగా తమ ప్రభుత్వం పనిచేస్తుందని స్పష్టం చేశారు. వీటిని దృష్టిలో పెట్టుకొని నిర్ణయాలు తీసుకోవాలని అధికారులకు మంత్రి సూచించారు. భూమిని నమ్ముకుని బతికే కష్టజీవులను ఈ ప్రభుత్వం కంటికి రెప్పలా కాపాడుకుంటుందన్నారు రైతుకు భూమికి సంబంధించి ఏ కష్టం వచ్చినా రెవిన్యూ కార్యాలయాలలో పరిష్కారం లభించేలా విధి విధానాలను తయారు చేస్తామన్నారు సమావేశంలో రెవెన్యూ శాఖ ముఖ్యకార్యదర్శి నవీన్ మిట్టల్, భూ చట్టాల నిపుణుడు సునీల్, సిసిఎల్ఎ పీడీ , సిఎం ఆర్ వో మకరంద్. సిసిఎల్ఎ సహాయ కార్యదర్శి లచ్చిరెడ్డి, పలు జిల్లాల కలెక్టర్లు, ఇతర రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలో గెలిచి తీరాలి

(మొదటిపేజీ తరువాయి)

ఈ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఏఐసిసి ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర్ రాజనర్సింహ, సీతక్క, శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన ఏడాది కాలంలో ఇచ్చిన హామీలు నిలబెట్టుకుంటూనే అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని అన్నారు. 55 వేల ఉద్యోగాలు ఇవ్వడంతో పాటు స్కిల్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీ మంజూరు చేసి పనులు చెపట్టామని, దాదాపు రెండు లక్షల కోట్ల పెట్టుబడులు తేవడం జరిగిందని, ఇవన్నీ యువతకు వివరించాలని సూచించారు. ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ కి విజయవకాశాలు మెండుగా ఉన్నాయని అన్నారు. తెలంగాణ ఇన్చార్జ్ గా నియమించబడ్డ తర్వాత తొలిసారిగా మీనాక్షి నటరాజన్ జూమ్ మీటింగ్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ అంటే తనకు ఇంత అభిమానం అని ఇక్కడ అనేక మంది నాయకులతో తనకు మంచి పరిచయాలు ఉన్నాయని, తెలంగాణను దేశానికి ఒక మోడల్ రాష్ట్రంగా తీర్చిదిద్దాలని అన్నారు. అంత కలిసికట్టుగా పనిచేయాలని, పట్టభద్రుల ఎన్నికలను క్యాడర్ అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని ఎట్టి పరిస్థితుల్లో గెలిచి తీరాలి అన్నారు.

# లిథియం ఎక్స్‌ప్లొరేషన్ విషయంలో భారత్-అర్జెంటీనా మధ్య కీలక ఒప్పందం

**కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి, అర్జెంటీనాలోని కెటమార్కా గవర్నర్ జలీల్ సమక్షంలో ఒప్పందం**

**మహా:** లిథియం ఎక్స్‌ప్లొరేషన్‌తో పాటు, గనుల రంగంలో పరస్పర సహకారం విషయంలో భారత్, అర్జెంటీనా దేశాల మధ్య బుధవారం ఢిల్లీలో కీలక ఒప్పందం జరిగింది. కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి, అర్జెంటీనాలోని కెటమార్కా గవర్నర్ రౌల్ అలెజాంద్రో జలీల్ ల సమక్షంలో ఈ ఒప్పందం జరిగింది. కేంద్ర గనుల శాఖకు చెందిన పీఎస్ యూ మినరల్ ఎక్స్‌ప్లొరేషన్ అండ్ కన్సల్టెన్సీ లిమిటెడ్ (ఎంఈసీఎల్ ), అర్జెంటీనాలోని కెటమార్క ప్రోవిన్షియల్ ప్రభుత్వం మధ్య ఈ కీలకమైన అవగాహనా ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందంతో క్రిటికల్ మినరల్స్ విషయంలో వనరుల అభివృద్ధి, మినరల్స్ ఎక్స్‌ప్లొరేషన్ అంశాల్లో పరస్పర సహకారం అందించుకోవడం మరింత సులభం కానుంది. అంతకుముందు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, కెటమార్కా గవర్నర్ జలీల్ మధ్య ఇరుదేశాలకు సంబంధించిన భవిష్యత్ కార్యాచరణకు సంబంధించిన చర్చ జరిగింది. ఎలక్ట్రిక్ వాహనాల బ్యాటరీలు, పునరుత్పాదక శక్తి నిల్వలో ఎంతో కీలకమైన మినరల్స్ ఖనిజాలపై భారతదేశంలో పెరుగుతున్న డిమాండ్ కు అనుగుణంగా.. 'లిథియం ట్రయాంగిల్'లో భాగమైన అర్జెంటీనా తోడ్పాటు అవసరమని.. ఈ విషయంలో అర్జెంటీనాతో పరస్పర సహకారంతో పనిచేసేందుకు భారతదేశం సిద్ధంగా ఉందని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ఇప్పటికే భారతదేశ ప్రభుత్వ రంగ సంస్థ అయిన కాబిల్, పలు ప్రయివేట్ సంస్థలు అర్జెంటీనాలో లిథియం ఎక్స్‌ప్లొరేషన్ ప్రారంభించిన విషయాన్ని గుర్తుచేస్తూ.. రానున్న 45 ఏళ్లలో మైనింగ్ పూర్తిస్థాయిలో ప్రారంభం కానుందని కిషన్ రెడ్డి తెలియజేశారు. అనంతరం కెటమార్కా గవర్నర్ మాట్లాడుతూ.. తమ దేశంలో గనుల రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు రావాలని భారత కంపెనీలను ఆహ్వానించారు. ఇందుకోసం సింగిల్ విండో సిస్టమ్ ద్వారా సహకారం అందించనున్నట్లు ఆయన తెలిపారు. పెట్టుబడులకు అవకాశాలు, దీర్ఘకాలిక సరఫరా ఒప్పందాలు, క్రిటికల్ మినరల్స్ విషయంలో జాయింట్ వెంచర్లతోపాటు తదితర అంశాలపై ఇరు పక్షాలు లోతుగా చర్చించాయి. ఇరు దేశాలకు లాభం చేకూరేలా పాలసీ విధివిధానాలు, నియంత్రణ తీరు, సుస్థిరమైన మైనింగ్ వంటి అంశాలు కూడా చర్చించారు.తాజా ఒప్పందంతో క్రిటికల్ మినరల్స్ రంగంలో భారత్, అర్జెంటీనా మధ్య సత్సంబంధాలను మరింత మెరుగుపరుచుకునేందుకు బాటలు పడనున్నాయి. ఈ ఒప్పందంతో లిథియం అన్వేషణలో పురోగతి, వనరుల లభ్యతతో పాటు లాటిన్ అమెరికాలోని మైనింగ్ రంగంలో భారత్ కంపెనీలకు సరికొత్త అవకాశాలకు దారులు తెరుచుకున్నాయి.



EDITORIAL సంపాదకీయం

# పాకిస్తాన్ వంకరబుద్ధి



పాకిస్తాన్ వంకరబుద్ధి మారడం లేదు. దరిద్రంలో కూరుకుపోతున్నా.. దేశ ప్రజల సంక్షేమం వదిలి పొరుగుదేశమైన భారత్ లో వేలుపెడుతోంది. తరచూ కయ్యానికి కాలుదువ్వి చివాట్లు తినడం పాక్ పాలకులకు మామూలే. కాశ్మీర్ విషయంలో ఆదినుండీ పట్టుదల ప్రదర్శిస్తున్న పాక్ ఇపుడు మళ్ళీ కొత్త నినాదం అందుకుంది. కాశ్మీరీ ప్రజలు తమ ప్రజాస్వామ్య హక్కులను వినియోగించుకునేందుకు ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి తీర్మానాలను భారత్ అమలు చేయాలని పాకిస్తాన్ వాదిస్తోంది. కాశ్మీర్‌లో ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించాలని కోరుతూ పాకిస్తాన్ పార్లమెంటు ఒక తీర్మానాన్ని ఆమోదించడం మళ్ళీ మానిన గాయాన్ని తట్టిలేపుతున్నట్లుంది. కాశ్మీర్ ప్రజలు ఏ దేశంలో కలిసి ఉండాలో తెలుసుకోవడం కోసం ఓటింగ్ నిర్వహించడమే ఈ ప్లెబిసైట్ ఉద్దేశం. అయితే, కాశ్మీర్ విషయంలో పాకిస్తాన్ ఇలాంటి తీర్మానాలు చేయడం ఇదే మొదటిసారి కాదు. కానీ ఈ తాజా తీర్మానం వెనుక కారణంపై రకరకాల చర్చలు సాగుతున్నాయి. ఈ తీర్మానాన్ని కాశ్మీర్ వ్యవహారాల మంత్రి ఇంజనీర్ అమీర్ ముకమ్ నేషనల్ అసెంబ్లీ లో ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా కాశ్మీరీ ప్రజల హక్కుల కోసం పాకిస్తాన్ రాజకీయ, నైతిక, దౌత్యపరమైన మద్దతు అందిస్తుందని అన్నారు. మానవ హక్కుల పరిస్థితులను మెరుగుపరచాలని, నిర్బంధించబడిన నేతలను విడుదల చేయాలని మరియు అణచివేత ధోరణిని విడనాడాలని భారత్‌ను కోరుతూ ఈ తీర్మానంలో పేర్కొన్నారు. భారత ప్రభుత్వం 2019 ఆగస్టు 5న ఆర్టికల్ 370 రద్దు చేయడంతో జమ్మూ కాశ్మీర్ తన స్పెషల్ స్టేటస్‌ని కోల్పోయింది. తర్వాత ఈ ప్రాంతం రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా విభజించబడింది. అప్పటి నుంచి భారత్‌పాకిస్తాన్ మధ్య ద్వైపాక్షిక సంబంధాలు మరింత దిగజారాయి. కాశ్మీర్ విషయంలో పాకిస్తాన్ వాదనను భారత్ ఎప్పటికప్పుడు తిరస్కరిస్తూనే ఉంది. జమ్మూ కాశ్మీర్ భారతదేశంలో ఎప్పటికీ అంతర్భాగమేనని ఇండియా పలుమార్లు స్పష్టం చేసింది. భారత్ పాకిస్తాన్ మధ్య కాశ్మీ వివాదం 1947 స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఉంది. భారత్ నుంచి విడిపోయి ప్రత్యేక దేశంగా పాకిస్తాన్ ఏర్పడ్డాక.. ఇరు దేశాల మధ్యలో ఉన్న కాశ్మీర్ పై పాకిస్తాన్ కన్నేసింది. ఈ క్రమంలో పాక్ సైన్యం కాశ్మీర్ పై దాడి చేయగా.. అప్పటి జమ్ము కాశ్మీర్ మహారాజు భారత్ తో కొన్ని ప్రత్యేక షరుతులతో తన రాజ్యాన్ని అప్పగించేశారు. ఇక అప్పటి నుంచి పాకిస్తాన్, భారత్ ల మధ్య కాశ్మీర్ పరిష్కారం లేని సమస్యగానే మిగిలిపోయింది. కాశ్మీర్ లోని కొంత భూభాగం ఇప్పటికీ పాకిస్తాన్ ఆధీనంలో ఉంది. ఇపుడు పిఓకే పై భారత్ కన్నేసింది. ఆర్టికల్ 370 రద్దు తర్వాత బిజెపి ప్రభుత్వ టార్గెట్ పిఓకేనే అన్న చర్చ కూడా ఉంది. ఇటీవల కాలంలో ఉక్రెయిన్ పై రష్యా దాడుల నేపథ్యంలో పిఓకేపైనా చర్చ జరుగుతున్నది. ఈ క్రమంలో పాక్ మళ్ళీ పాతడిమాండ్ ను తెరపైకి తేవడం వెనుక ఇతర దేశాలు ఉన్నాయా? దేశంలోని ప్రజల చూపును మళ్ళిచేందుకా అన్న చర్చ జరుగుతోంది.




# మిస్ వరల్డ్ భారత్

ప్రపంచ సుందరి పోటీలు మొదటిసారిగా 1951లో యునైటెడ్ కింగ్‌డమ్‌లోని లండన్‌లో జరిగాయి. దీనిని ఎరిక్ మోర్లీ అనే ఎంటర్‌టైన్‌మెంట్ ఎంటర్‌ప్రెన్యూర్ రూపొందించారు. మొదటి ప్రపంచ సుందరి పోటీ జూలై 29, 1951న లండన్‌లోని లైసియం బాల్‌రూమ్‌లో జరిగింది. ఫెస్టివల్ ఆఫ్ బ్రిటన్‌ను ప్రోత్సహించడానికి ఈ పోటీని మొదట ఒకఆఫ్ ఈవెంట్‌గా భావించారు. స్వీడన్‌కు చెందిన కికీ హకాన్సన్ 1951లో మొదటి ప్రపంచ సుందరి కిరీటాన్ని అందుకుంది. మిస్ యూనివర్స్, మిస్ ఇంటర్నేషనల్ మరియు మిస్ ఎర్త్‌లతో పాటు బిగ్ ఫోర్ అందాల పోటీల్లో మిస్ వరల్డ్ ఒకటి.


### భారత్ ట్రాక్ రికార్డు

- 1996లో ఇండియాలో ఈ పోటీలు జరగగా అందులో గ్రీస్‌కి చెందిన ఇరెనా స్క్లీవా కిరీటాన్ని గెలుచుకుంది. ఆ పోటీల్లో భారత్ టాప్ 5లో నిలిచింది. ఆ తర్వాత ఇప్పుడు మళ్ళీ ఈ మిస్ వరల్డ్ పోటీలకు ఇండియా వేదిక కానుందని మిస్ వరల్డ్ ఆర్గనైజేషన్ చైర్ పర్సన్ అండ్ సీఈఓ జూలియా మూర్లే తెలిపారు.
- భారత్ కు సంబంధించిన ఇప్పటివరకు ఆరుగురు టైటిల్ విజేతలుగా నిలిచారు.
- 1966లో మొదటి టైటిల్‌ను (రీటా ఫారియా) గెలుచుకుంది మరియు చివరిగా 2017లో (మానుషి చిల్లర్) గెలిచింది.
- భారతదేశం నుండి మిస్ వరల్డ్ విజేతల జాబితా (19512025)
- 1966 లో రీటా ఫారియా మిస్ వరల్డ్ డాక్టర్‌గా గెలుపొందిన మొదటి భారతీయురాలు మరియు ఆసియన్
- 1994లో ఐశ్వర్య రాయ్ గ్లోబల్ ఫిల్మ్ ఐకాన్, అత్యంత అందమైన మహిళా నటి, గ్లోబల్ అంబాసిడర్, పరోపకారిగా గుర్తింపు పొందింది.
- 1997 డయానా హేడెన్ మూడు ఉపశీర్షికలను గెలుచుకుంది: మిస్ ఫోటోజెనిక్, మిస్ బీచ్‌వేర్, మిస్ వరల్డ్ పర్సనాలిటీ యాక్ట్రెస్, రచయిత
- 1999లో యుక్తా ముఖే బాలీవుడ్ నటి నటి, మోడల్
- 2000లో ప్రియాంక చోప్రా గ్లోబల్ సూపర్ స్టార్, యునిసెఫ్ గుడ్విల్ అంబాసిడర్ నటి, నిర్మాత, గాయని, పరోపకారి
- 2017లో మానుషి చిల్లర్ "ప్రాజెక్ట్ శక్తి" నటి, సామాజిక కార్యకర్త ద్వారా మహిళల ఆరోగ్యం మరియు పారిశుధ్యం కోసం వాదించారు.





## టారిఫ్‌ల విషయంలో..
# తగ్గేదెలే
### భారత్ దగ్గర చాలా డబ్బు ఉందంటున్న ట్రంప్



**మహా:** టారిఫ్‌ల విషయంలో ఎవరికీ మినహాయింపు లేదని తాను మోదీతో వెల్లడించినట్లు ట్రంప్ పేర్కొన్నారు. వీరిద్దరి మధ్య ఇటీవల జరిగిన మీటింగ్‌లో టారిఫ్‌ల గురించి ఆసక్తికర చర్చ నడిచింది. ఈ విషయాన్ని స్వయంగా ట్రంపే వెల్లడించారు. బిలియనీర్ మిత్రుడు ఎలాన్ మస్క్‌తో కలిసి ఆయన విలేకర్ల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ట్రంప్ మాట్లాడుతూ..''మనం ఇక్కడ ఏం చేయబోతున్నాం.. పరస్పరం పన్నులు విధించుకోబోతున్నామని నేను ఇటీవల ప్రధానికి మోదీకి చెప్పాను. మీరు ఎంత ఛార్జి చేస్తే.. నేనూ అంతే విధిస్తా. ఇంతలో ఆయన ఏదో చెప్పబోయారు. వద్దు.. వద్దు .. నేను దానిని ఇష్టపడను. మీరు ఎంత ఛార్జి చేస్తే.. నేను అంతే విధిస్తాను'' అని స్పష్టంగా చెప్పాను. అమెరికా నుంచి దిగుమతి చేసుకొనే వాటిపై అత్యధిక సుంకాలు విధించే దేశాల్లో భారత్ కూడా ఉంది. ముఖ్యంగా ఆటోమొబైల్ రంగంలో ఇది స్పష్టంగా కనిపిస్తుంది. అమెరికా నుంచి దిగుమతి అయ్యే కార్లపై దాదాపు 100శాతం సుంకాలను విధిస్తుంది. తాజాగా సమావేశంలో ట్రంప్ పక్కనే కూర్చొన్న మస్క్ కూడా ఈ విషయాన్ని ధ్రువీకరించారు. ''అవును. ఆటో దిగుమతులపై 100శాతం పన్ను విధిస్తుంది'' అని ట్రంప్ వ్యాఖ్యలను సమర్థించారు. ''నేను 25 శాతం పన్నులు విధిస్తే.. అబ్బో అంత భయంకరంగానా అని అంటారు.. అందుకే నేను ఆ మాట ఇక అనను. వారెంత విధిస్తే.. మనమూ అంతే ఛార్జి చేస్తాం. నాతో ఎవరూ వాదించలేరు. అప్పుడే వారు సుంకాలను నిలిపేస్తారు.'' అని వివరించారు. పన్ను విషయంలో భారత్‌ను ట్రంప్ తప్పుపట్టడం ఇదే తొలిసారి కాదు. తన తొలి విడత పాలన సమయంలో కూడా ఇండియన్ టారిఫ్ కింగ్ అని వ్యాఖ్యానించేవారు. ఈ సందర్భంగా భారత్ ఎన్నికల్లో ఓటర్ల సంఖ్య పెంచేందుకు అమెరికా డబ్బులు ఇవ్వడంపై కూడా ట్రంప్ స్పందించారు. న్యూఢిల్లీ వద్ద చాలా సొమ్ము ఉందన్నారు. ప్రపంచంలోనే అత్యధిక పన్నులు వసూలు చేస్తున్న దేశాల్లో అది ఒకటిగా అభివర్ణించారు. తనకు భారత ప్రజలు, ఆ దేశ ప్రధాని పట్ల చాలా గౌరవం ఉందన్నారు. కానీ, వారి ఓటర్ల సంఖ్యను పెంచేందుకు 21 మిలియన్ డాలర్లు ఇవ్వాలా? మరి మన దేశంలో ఓటర్ల పరిస్థితి ఎలా ఉందని ట్రంప్ ప్రశ్నించారు. ప్రధాని మోదీ ఇటీవల వాషింగ్టన్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా భారత్‌అమెరికా వాణిజ్యాన్ని 2030 నాటికి 500 బిలియన్ డాలర్లకు చేర్చాలని లక్ష్యంగా పెట్టుకొన్నారు. దీంతోపాటు ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం కుదుర్చుకొనేందుకు సన్నాహాలు మొదలుపెట్టారు. ఓవైపు మోదీపై గౌరవం చాటుతూనే అమెరికా ఫస్ట్ నినాదానికి అనుగుణంగా ట్రంప్ తెంపరితనం చూపుతున్నారు.

# భూమిక.. జీవన కణిక

భూమి హక్కు అవుతుంది.. నీ బతుకు అవుతుంది..
భవితగా మెరుస్తుంది. నిన్ను నిన్నుగా నిలుపుతుంది.. నువ్వు ఉన్నత శిఖరాలకు చేరితే మురుస్తుంది..
నాకేమీ అనుకుంటూ నువ్వు తన్నుతూ వెళ్లుతుంటే పసివాడు అనుకుని ముసిముసిగా నవ్వుకుంటుంది
నువ్వు నిటారుగా నిలబడేందుకు ఊతం అవుతుంది.. చెట్టు అవుతుంది. కాయ అయ్యి పండుతుంది
మధ్యలో పువ్వుగా నవ్వుతుంది. చిటారు కొమ్మన పిట్ట కిలకిల బతికేందుకు గింజ అవుతుంది
సాగే నాగరికతలకు నడుమ వారధి అయ్యేందుకు నడుం బిగిస్తుంది
ఆకాశపు చినుకమ్మ తనపై రివ్వున వచ్చి వాలేందుకు విటువవుతుంది. చివురు అవుతుంది
పలు యుద్ధాలకు విధిలేక నెత్తుటి చారిక అవుతుంది
శాంతి సందేశాలకు తానే హోమగుండం అవుతుంది..
పచ్చదనంపైట కొంగుతో కన్నెపడుచు అవుతుంది. నిరంతర కవిత ఝరిగా మారుతుంది.
నీ ఒంటి మెరుపు బంగారం సింగారం పురుడు పోసుకునే బాలింత అవుతుంది
నీ సంచలిత జీవన జగధగధగలకు ఇంధనం అయ్యే నల్లని బొగ్గు గని అవుతుంది
నువ్వు భౌతికంగా సుదూర తీరాలకు వెళ్లినా నిను వీడని నీడ అవుతుంది
ఇక ఎటూ వెళ్లలేని నీ అంతిమ నిస్సత్తువ దశలో ఇది నీ నేస్తమవుతుంది
నీ కంటూ ఏమి తెలియని స్థితిలో నిన్ను అక్కున చేర్చుకుని చెక్కిలి నిమురుతుంది
గుండెకు హత్తుకుంటుంది. ఇది భూమి రా.ఇదినిన్ను కన్న ప్రాణి కరుణ రా...
నిక్కముగా ఇది అజరామర గాలి... వెలుతురు.. నీటితో బుట్టువురా...
నువ్వు చెరిపేసుకోలేని నీ నుదుటి బొట్టురా

- యర్రవల్లి జగన్మోహన రావు



## రచనలకు ఆహ్వానం

ప్రతీరోజు ప్రచురితమయ్యే ఎడిట్ పేజీకి దేశ, రాష్ట్ర రాజకీయాలు, అంతర్జాతీయ పరిణామాలు, ప్రభుత్వాల తీరుతెన్నులు, వివిధ రంగాలపై విశ్లేషణలు, వ్యాసాలు, తాజా అంశాలపై అభిప్రాయాలు పంపండి.

మీ రచనలు పంపాల్సిన చిరునామా:
mahaapatrika@gmail.com
whatsapp-
7436939999

# ఆర్డీవో కార్యాలయం ఎదుట సీపీఎం ధర్నా

- రామోజీ ఫిలిం సిటీలో ఇళ్ల స్థలాలు ఇవ్వాలి
- ఏ ఒక్కరికి ఇంటి స్థలం ఇవ్వకపోయినా ఊరుకోం
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య



**ఇబ్రహీంపట్నం, మహా:** పేదలకు 2007లో ఇచ్చిన ఇండ్ల స్థలాల సర్టిఫికెట్ ఒకటి రద్దయిన ఊరుకోబోమ ని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పి యాదయ్య హెచ్చరిం చారు. సీపీఐ(ఎం) నాయకత్వంలో బుధవారం ఆర్డీవో సమక్షంలో రామోజీ ఫిలిం సిటీ యాజమాన్యంతో జర గాల్సిన చర్చలకు నాగన్ పల్లి, పోల్కంపల్లి రాయపోల్, ముకునూరు గ్రామాల నుంచి వందలాది మంది పేదలు తరలివచ్చారు. ఈ చర్చలు విఫలం కావడంతో ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం బడా పారిశ్రామికవేత్తలకు లక్షలాది ఎకరాల భూములను ధారాధత్వం చేస్తోదన్నారు. ఫా ర్మాసిటీ, ఫ్యూచర్ సిటీ, ఫోర్త్ సిటీ పేరుతో వేల ఎకరాల భూములను పేదల నుంచి గుంజు కుంటుందన్నారు. కానీ గత 17 సంవత్సరాలుగా ప్రభుత్వమే ఇచ్చిన ఇళ్ల స్థలాలలోకి పేదలు అడుగు పెట్టకుండా అడ్డు కుంటున్న రామోజీరావు యాజమాన్యంపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. పేదలకు ఇచ్చిన ఇండ్ల స్థలాలను వెంటనే చూపాలని డిమాండ్ చేశారు. కానీ అధికారుల తీరు రామోజీ యాజమాన్యానికి ఊడిగం చేసే విధంగా ఉందని మం డిపడ్డారు. గత 17 సంవత్సరాల కాలంలో ఈ ఇండ్ల స్థలాలు లబ్ధిదారుల్లో ఎంతమంది చనిపోయారు? ఎన్ని కుటుంబాల యువకులు ఉద్యోగాలు సంపాదిం చారు? ఎంతమంది నిజంగా ఇల్లు లేని వారు ఉన్నా రన్న వివరాలను సర్వే చేసి ఆ మేరకు ఇండ్ల స్థలాలు ఇస్తామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని మండి పడ్డారు. ఇప్పటికే ఇండ్ల స్థలాలు సర్టిఫికెట్ ఇచ్చిన వా రందరికీ స్థలాలు చూపాల్సిందేనని డిమాండ్ చేశారు. ఏ ఒక్కరి ఇంటి స్థలాన్ని రద్దు చేసిన ఊరుకోబోమనీ అధికారులను హెచ్చరించారు. గతంలో ఆర్డీవో, పోలీసుల సమక్షం రామోజీరావు యాజమాన్యం లి ఖితపూర్వకంగా ఇచ్చిన ఒప్పంద పత్రాన్ని ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. తమ ఆక్రమ ణలో ఉన్న 20 ఎకరాల పేద ఇండ్ల స్థలాలకు బదులు, మరో ప్రాంతంలో 25 ఎకరాల భూమిని కొనుగోలు చేసి ఇస్తామని ఒప్పంద పత్రాలు రాసి ఇచ్చిన ఎందుకు ఆ హామీని నెరవేర్చడం లేదని ప్రశ్నించారు. ఓవైపు ఇండ్ల స్థలాలున్న పేదలకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని ప్రభుత్వం ప్రకటిస్తున్న తరుణంలో ఇండ్ల స్థలాలు ఇవ్వకుండా అడ్డపడుతున్న రామోజీ ఫిలిం సిటీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కావాలనే రామోజీ ఫిల్మ్ సిటీ యాజ మాన్యానికి వత్తాసు పలికేందుకే చర్చలు వాయిదా వే స్తున్నారన్నారు. అధికార యంత్రాంగం ఇదే విధంగా చర్చలను వాయిదా వేస్తూ పోతే తమకు కేటాయిం చిన స్థలంలోనే లబ్ధిదారులతో గుడిసెలు వేయించి రామోజీ ఫిలిం సిటీ యాజమాన్యం నిర్మించుకున్న గోడలను బద్దలు కొడతామని హెచ్చరించారు. అం తేకాకుండా రామోజీరావు ఆధీనంలో ఉన్న ప్రభుత్వ భూములను కూడా ఆక్రమిస్తామని హెచ్చరించారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కాడిగల్ల భాస్కర్, సామెల్ మాట్లాడుతూ.. రామోజీ కబంధ హస్తాల్లో ఉన్న ప్రభుత్వ భూములను ఆక్రమించడా నికి సీపీఐ(ఎం) వెనకాడబోదని అన్నారు. అధికార యంత్రాంగా నిర్లక్ష్యమే కొట్టొచ్చినట్లు కనిపిస్తుందని విమర్శించారు. కావాలనే ఇబ్రహీంపట్నం ఆర్డీవో పేదలకు, రామోజీ ఫిలిం సిటీ యాజమాన్యానికి మధ్య జరగాల్సిన చర్చలను వాయిదా వేస్తున్నార న్నారు. తమకు కేటాయించిన స్థలంలోనే ఇండ్లను నిర్మించుకుంటామని హెచ్చరించారు. పేదల పక్షాన ఉద్యమాలు నిర్వహిస్తున్న సీపీఐఎం నేతలపై, పేదలపై ఎన్ని కేసులు విధించి.. నిర్బంధాలు ప్రయోగించిన వెనకడుగు వేసే ప్రసక్తే లేదన్నారు. ఈ ఉద్యమాన్ని నీరుగార్చే ప్రయత్నం చేసే శక్తులను పై సైతం పోరా డుతామన్నారు.




## 'కేటీఆర్ టీ స్టాల్'పై
# వివాదం

**మహా:** సిరిసిల్లకు చెందిన శ్రీనివాస్ సిరిసిల్ల బతుకమ్మ తెప్ప వద్ద ఏర్పాటు చేసిన కేటీఆర్ టీ స్టాల్ రాజకీయంగా హాట్ టాపిక్ గా మారింది. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కేటీఆర్ పై ఉన్న అభిమానంతో నాలుగేళ్ళ క్రితం శ్రీనివాస్ బతుకమ్మ తెప్ప వద్ద కేటీఆర్ ఫోటో తో ఆయన పేరు మీద టీ స్టాల్ ఏర్పాటు చేశారు. ఉదయం వాకింగ్ కు వచ్చే వారు పెద్ద సంఖ్యలో అక్కడ టీ తాగి కాసేపు సేదతీరుతారు. అటువైపు వెళ్లిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా కేటీఆర్ టీ స్టాల్ ట్రేడ్ లైసెన్స్ గురించి ఆరా తీశారు. ట్రేడ్ లైసెన్స్ లేకపోవడంతో కలెక్టర్ ఆదేశంతో టీ స్టాల్ ను మున్సిపల్ అధికారులు మూసివేయించారు. ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలని ఆదేశించారు. టీ స్టాల్ నిర్వాకుడు శ్రీనివాస్ మాత్రం లైసెన్స్ గురించి తనకు తెలియదని చిరు వ్యాపారినని ఆవేదన వ్యక్తం చేశారు. టీ స్టాల్ బంద్ చేయిం చడంతో ఉపాధి కోల్పోయానని శ్రీనివాస్ ఆవే దనను స్థానికులు కేటీఆర్ దృష్టి తీసుకెళ్ళారు.



# బీజేపీ, బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లో కి చేరికలు
## పార్టీలోకి ఆహ్వానించిన కంది శ్రీనివాస రెడ్డి

**ఆదిలాబాద్, మహా :** వచ్చే స్థానిక సంస్థల ఎన్ని కల్లో అందరూ కలిసికట్టుగా పనిచేసి కాంగ్రెస్ పార్టీకి విజయాన్ని అందించాలని ఆదిలాబాద్ అసెంబ్లీ ఇన్చార్జి కంది శ్రీనివాసరెడ్డి పిలుపుని చ్చారు. కార్యకర్తలే పార్టీకి బలమని పేర్కొన్నారు. ఆదిలాబాద్ పట్టణంలోని క్యాంపు కార్యాలయం, ప్రజాసేవా భవన్‌లో జరిగిన చేరికల కార్యక్రమా నికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పార్టీ సీనియర్ నాయకులు లోక ప్రవీణ్‌రెడ్డి, బూర్ల శంకరయ్య, సాయబ్‌రావు ఆధ్వర్యంలో బీజేపీ నుండి రామాగౌడ్, విఠల్‌గౌడ్, జగదీశ్వర్‌గౌడ్, సాగర్ గౌడ్, వేణుగోపాల్, ఎల్లయ్య కాంగ్రెస్ పార్టీలో చేరారు. అలాగే రాహుల్ ఆధ్వర్యంలో మహాలక్ష్మవాడ నుండి బీఆర్ఎస్‌కు చెందిన చంద్రకాంత్, అడ్వకేట్ అఫ్రోజ్ ఆధ్వర్యంలో న్యాయవాది జాదవ్ రవికిరణ్ హస్తం తీర్థం పుచ్చుకున్నారు. వీరందరికీ అసెంబ్లీ ఇన్చార్జి కంది శ్రీనివాసరెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి



సాదరంగా స్వాగతించారు. కష్టపడి పనిచే సినవారికి కాంగ్రెస్‌లో తప్పకుండా గుర్తింపు ఉంటుందని, స్థానిక సంస్థల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఆవుల వెంకన్న, నాయకులు కొండూరి రవి, మానే శంకర్, ఎం.ఏ కయ్యూమ్, అశోక్, రాహుల్ జమ్దడే, వసంత్, అడ్వకేట్ భావన సింగ్ ఠాకూర్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ డీసీఏ రైడ్‌లో ₹6.70 లక్షల విలువైన
# డ్రగ్స్ స్వాధీనం



**ఉప్పల్, మహా:** తెలంగాణ డీసీఏ ఉప్పల్ రైడ్‌లో ₹ 6.70 లక్షల విలువైన అక్రమ డ్రగ్స్ స్వాధీనం చేసుకుంది. తెలంగాణ డ్రగ్స్ కంట్రోల్ అడ్మిని స్ట్రేషన్ (DCA) మేడ్చల్‌మల్కాజిగిరి జిల్లా, ఉప్పల్ లో అనుమతి లేని గోడాన్‌పై దాడి చేసి, ₹ 6.70 లక్షల విలువైన అక్రమంగా నిల్వ చేసిన మందులను స్వాధీనం చేసుకుంది. ఆపరేషన్‌లో అబార్షన్ కిట్‌లు, అనాల్జెసిక్స్ మరియు యాంటిహిస్టామైన్‌లతో సహా గడువు ముగిసిన మందులను కనుగొన్నారు. అధికారులు తదుపరి పరిశోధనలు ప్రారంభిం చారు మరియు డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ చట్టం ప్రకారం కఠినమైన చర్యలు ఉంటాయి అని, చెల్లుబాటు అయ్యే డ్రగ్ లైసెన్స్ లేని సంస్థలకు మందులను సరఫరా చేయకుండా హోల్‌సేల్ వ్యాపారులను హెచ్చరించారు.

## సమన్వయంతో పనిచేసి మహా శివరాత్రి మహోత్సవాలను
# విజయవంతం చేయాలి

- ఈ నెల 26 నుంచి 28 వరకు జాతర నిర్వహణ..అదనపు కలెక్టర్ ఎం.సంపత్ రావు



**ములుగు, మహా :** అన్ని శాఖల అధికారులు సమన్వ యంతో పనిచేసి మహాశివరాత్రి మహోత్సవాలను విజయవంతం చేయాలని అదనపు కలెక్టర్ ఎం. సంపత్ రావు ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లో మహాశివరాత్రి జాతర సందర్భంగా డిఎస్పీ రవీందర్, ఆర్డీఓ వెంకటేష్, రామప్ప శ్రీ రామలింగే శ్వర స్వామి ఆలయ ఈవో, ఆయా శాఖల అధికా రులతో కలిసి అదనపు కలెక్టర్ జాతర నిర్వహణపై సమన్వయ సమావేశం నిర్వహించారు. మహాశివ రాత్రి సందర్భంగా అదనపు బస్సులు, పారిశుద్ధ్యం, పార్కింగ్, రోడ్డు నిర్వహణ, రామప్ప దేవాలయం వద్ద వసతి సౌకర్యం, తాగునీటి సరఫరా, హెల్త్ క్యాంప్ ల ఏర్పాటు, ఫైర్ ఇంజన్, హెల్ప్ సెంటర్ ఏర్పాటు, సాంస్కృతిక కార్యక్రమాలు తదితర అంశాలపై సంబంధిత శాఖ అధికారులు సిద్ధం చే సుకున్న ప్రణాళికను వివరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 26నుంచి 28వరకు మహా శివరాత్రి మహోత్సవ వేడుకలను వై భవోపేతంగా నిర్వహించాలని సూచించారు. భక్తుల కు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చే యాలన్నారు. నిర్దేశించుకున్న పనులను జాతర సమ యానికి సన్నద్ధమయ్యే విధంగా వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. జాతర కు వచ్చే భక్తుల సంఖ్య దృష్ట్యా పటిష్ట భద్రత వ్యవస్థ ఏర్పాటు చేయా లన్నారు. పార్కింగ్ ఏర్పాట్లు, రామప్పకు వచ్చే అన్ని రోడ్లలో ఉన్న గుంతలను వెంటనే పూడ్చి వేయాలని, రోడ్డుకు ఇరు వైపులా పిచ్చి మొక్కలను తొలగించా లని అధికారులను ఆదేశించారు. భక్తుల కోసం అవసరమైన మేర పందిళ్లు ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో సంబంధిత జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

**విద్యుత్ సమస్య పరిష్కారానికి 1912 టోల్ ఫ్రీ నంబర్ ను వినియోగించుకోండి..**

**: జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్**



విద్యుత్ వినియోగదారులకు మరింత మెరుగైన, నాణ్యమైన సేవలు అందించడంలో భాగంగా ఎటువంటి విద్యుత్ సమస్య తలెత్తినా 1912టోల్ ఫ్రీ నంబర్ లో సంప్రదించాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 24గంటలు వినియోగదారులకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తారని పేర్కొన్నారు. విద్యుత్ సరఫరాలో తలెత్తే ఇబ్బందులు, అంటే ట్రాన్స్ఫార్మ ర్ల ఫేయిల్యూర్, ఫ్యూజ్ ఆఫ్ కాల్స్, లోవోల్టేజీ, బ్రేక్ డౌన్స్ ప్రమాదభరింతగా ఉన్న స్తంభాలు, వైర్లు తదితర సమస్యలు పరిష్కరింపబడుతాయన్నారు. విద్యుత్ మీటర్లలో సమస్యలు, విద్యుత్ సర్వీసుల సమస్యలు, అన్ని రకాల విద్యుత్ సేవలో ఉన్నటువం టి సమస్యల కోసం టోల్ ఫ్రీ నెంబర్ ను సంప్రదించి పరిష్కరించుకోవాలన్నారు. వినియోగదారుల ఫిర్యాదుల సత్వర పరిష్కారం కావడానికి టోల్ ఫ్రీ నంబర్లు ఎంతగానో దోహదపడుతాయన్నారు. వి నియోగదారులు మండల అధికారులైన ములుగు : 9440814942, మల్లంపల్లి : 8333923909, వెంకటాపూర్ : 9440814859, గోవిందారవపేట : 9440814857, తాడ్వాయి : 7901678229, ఏటూరునాగారం : 9440814867, కన్నాయిగూడెం : 7901678232, మంగపేట : 9440814941, వాజేడు : 9440159490, వెంకటాపూరం : 944081475 నెంబర్లలో సంప్ర దించాలని కలెక్టర్ సూచించారు.



## స్మార్ట్ సిటీ పనులను
# నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయండి

- బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే
- హనుమకొండ పరిధిలో స్మార్ట్ రోడ్ల పరిశీలన....

**హనుమకొండ, మహా:** గ్రేటర్ వరంగల్ మహా నగర పరిధిలోని స్మార్ట్ సిటీ పనులను నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలని బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. హనుమకొండ జిల్లా జిడబ్ల్యూసి పరిధిలోస్మార్ట్ సిటీ పథకంక్రిందకొనసాగుతున్నపలుఅభివృద్ధిపనులను కమిషనర్ బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా టీచర్స్ కాలనీ ఫేజ్ 1 లో సిసి రోడ్ ను, వడ్డేపల్లి బండ్ పై కొనసాగుతున్న అభివృద్ధి పనులు, 52వ డివిజన్ రాజాజీ నగర్ కల్వర్టు పనులు, నయీం నగర్ లో రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు, పద్మాక్షి టెంపుల్ రోడ్డు యందు సిసి రోడ్డు డ్రైన్ పనులను కమిషనర్ కొలతల ద్వారా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర, డి ఈ లు రవి కిరణ్, అజ్మీరా శ్రీకాంత్, స్మార్ట్ సిటీ పిఎంసి భాస్కర్ రెడ్డి, శ్రీనివాసరాజు, తదితరులు పాల్గొన్నారు.

## NSS వాలంటీర్లకు యాంటీ డ్రగ్ సోల్జర్స్ గా
# శిక్షణా కార్యక్రమం




**ఉప్పల్, మహా:** తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో (TGANB) సహకారంతో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉప్పల్ లో మాదకద్రవ్యాల దుర్వినియోగ వ్యతిరేక ప్రచారాన్ని చేపట్టింది. ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లకు యాంటీ డ్రగ్ సోల్జర్స్ గా ఒక రోజు శిక్షణా కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.విజయ్ కుమార్ అధ్యక్షత వహించగా, ఎన్ ఎస్ ఎస్ పిఓ జె .విశ్వనాథ్ కుమార్, యాంటీ డ్రగ్స్ కమిటీ కన్వీనర్ డా.ఆర్. చంద్రసాగర్ కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో (TGANB) నుండి ఇన్స్పెక్టర్ డి.రామ్ ప్రసాద్ గారు రిసోర్స్ పర్సన్ గా వ్యవహరించగా, ఉప్పల్ సిఐ ఎలక్షన్ రెడ్డి, ఎస్సై చిరంజీవిలు ముఖ్య అతి థులుగా ప్రసంగించారు. అకడమిక్ కోఆర్డినేటర్ కె.గీత, డా.జి.తిరుపతయ్య పాల్గొని ప్రసంగించ గా, అధ్యాపకులు డా.సిహెచ్ సత్యనారాయణ, డా.ఎన్ రాజశ్రీ, పి.విజయ్ కుమార్, డా.వి.శ్రీనివా సరావు తదితరులు పాల్గొన్నారు. ప్రిన్సిపాల్ డా.కె. విజయ్ కుమార్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల నిర్మూలనలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్ సైనికుడిలా ప్రచారపోరాటం చేయాలని ఆకాంక్షించారు. డ్రగ్స్ సంబంధించిన ఎలాంటి సమాచారం ఉన్నా టోల్ ఫ్రీ నెంబర్ 1908 కి తెలపాలని కోరారు. ఎ.ఎన్.




బి. సిఐ రామ్ ప్రసాద్ పలు డ్రగ్స్ బాధిత కేసులను, వాటి పరిణామాలను ఉదహరించి పిపిటీతో ప్రసం గించగా, ఉప్పల్ సిఐ ఎలక్షన్ రెడ్డి డ్రగ్స్ వ్యతిరేక చట్టాలు సెక్షన్లు శిక్షలు తెలిపారు. ఎన్ఎ స్ ఎస్ వాలంటీర్ సిహెచ్.యమున యువతకు పునరావా సం, డీ అడిక్షన్ అనే అంశాలపై ప్రసంగించింది. ఎన్ ఎస్ ఎస్ పిఓ జె.విశ్వనాథ్ కుమార్ మాట్లా డుతూ డ్రగ్స్ కీ, నేరాలకీ మధ్యగల సంబంధాల దృష్ట్యా తెలంగాణాని డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చి దిద్దే బాధ్యత యువతదే అన్నారు. రసాయన శాస్త్ర అధ్యాపకులు కె.గీత మాట్లాడుతూ వివిధ రకాల డ్రగ్స్ లను ఉదహరించారు. డా.జి.తిరుపతయ్య మాట్లాడుతూ డ్రగ్స్ వల్ల కలిగే దుష్పరిణామాలపై సంపూర్ణ అవగాహన కల్పించడమే ఈ శిక్షణా కా ర్యక్రమం ప్రాథమిక లక్ష్యమని అన్నారు. ఒకరోజు శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న వాలంటీర్లకి ధృవ పత్రాలు అందజేశారు.


# ఘనంగా చత్రపతి శివాజీ జయంతి
## పూలమాలవేసి నివాళులర్పించిన ఆరె కులస్థులు

**ములుగు, మహా :** ములుగు జిల్లా మల్లంపల్లి మండలం మహ్మద్ గౌస్ పల్లిలో హిందూ సామ్రా జ్య స్థాపకుడు ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ఆరె కులస్థులు, పెద్దల సమక్షంలో శివాజీ విగ్రహానికి పూలమాలలువే సి నివాళులర్పించారు. ఛత్రపతి శివాజీ భారతదేశం లో మరాఠా సామ్రాజ్యాన్ని స్థాపించి మొఘలులను ఎదిరించి మరాఠా వీరుడుగా కీర్తిప్రతిష్ఠలు పొందా డన్నారు. వందలాది రాజ్యాలను జయించిన శివాజీ మహిళలపట్ల అత్యంత గౌరవాన్ని ప్రదర్శించారని పేర్కొన్నారు. మహిళలను గౌరవించడం హిందూ ధర్మానికి ప్రతీకగా పేర్కొన్నారు. యువత శివాజీ మహరాజ్ ను ఆదర్శంగా తీసుకొని ఆయన ఆశ



యాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కా ర్యక్రమంలో కుడుతాల రమేష్, సూరపు యువరాజు, తిప్పారాపు కిషన్ రావు, ఇరువల యుగేందర్, వజ్జిరి చందు, బాసిడి తిరుపతి, సురవు రాజన్న, వజ్జిరి నాగరాజు, నేపాల్, తదితరులు పాల్గొన్నారు.

# వెలవెలబోతున్న బిర్యాని సెంటర్లు
## చికెన్ ఆర్డర్ నిల్ - మటన్ గిరాకీ ఫుల్



**మహా:** ప్రస్తుత కాలంలో చిన్నపిల్లల నుండి పెద్దలవరకు అందరికీ ఇష్టమైన వంటకం ఏదంటే చికెన్ బిర్యాని అని చెప్పవచ్చు. ఐకానిక్ వంటకమైన చికెన్ బిర్యానీ వంటకం పై బర్డ్ ఫ్లూ ప్రభావం పూర్తిగా పడింది. బర్డ్ ఫ్లూ భయంతో గ్రేటర్ వరంగల్ నగరవాసులు బిర్యానీ తినా లంటేనే జంకుతున్నారు. సగానికి పైగా ఆర్డర్లు తగ్గినట్లు హోటల్ యజమానులు చెబుతు న్నారు. అదే సమయంలో మటన్ బిర్యానీకి గిరాకీ పెద్ద ఎత్తున పెరిగిందని అంటున్నారు. గతంలో మటన్ ఇష్టం లేనివారు కూడా ఇప్పుడు మటన్ ఆర్డర్ చేస్తున్నారని చెబుతున్నారు. గతకొన్ని రోజులుగా బర్డ్ ఫ్లూ భయం రాష్ట్రాన్ని వణ కిస్తోంది. బర్డ్ ఫ్లూ సోకి లక్షల కోళ్లు మత్యువాత పడ్డాయి. దాని ప్రభావం చికెన్ విక్రయాలపై పడింది. గ్రేటర్ వరంగల్ నగరంలో గతంలో పోలిస్తే విక్రయాలు సగానికి పైగా పడిపోయా యి. ఈ ఆదివారం 35 శాతం మాత్రమే విక్రయాలు సాగాయని వ్యాపారులు చెబు తున్నారు. అంతా బర్డ్ ఫ్లూ భయమే కారణమ ని వాపోతున్నారు. తాజాగా.. బర్డ్ ఫ్లూ ఎఫెక్ట్ చికెన్ వంటకాలపైనా కూడా పడింది. ముఖ్యంగా ప్రముఖ బిర్యానీ సెంటర్ల పై బర్డ్ ఫ్లూ ఎఫెక్ట్ గట్టిగానే పడినట్లు హోటల్ యజమానులు చెబుతున్నారు. ఐకానిక్ ఫుడ్ అయిన బిర్యానీని తినేందుకు ప్రజలు వెనకడుగు వేస్తున్నారు. ఫ్లూ వ్యాప్తి నేపథ్యంలో చికెన్ బిర్యానీ తినేందుకు ఒకటికి రెండు సార్లు ఆలోచిస్తున్నారు. మొన్నటి వరకు ఎంతో ఇష్టంగా తిన్న చికెన్ బిర్యానీ వైపు కనీసం కన్నెత్తి చూడడం లేదు. చికెన్ బిర్యానీ ఆర్డర్లు లేక చాలా రెస్టారెంట్లు, హోటల్స్ వెలవెలబో తున్నాయి. చికెన్ కంటే ఎక్కువగా మటన్ బిర్యానీ ఆర్డర్ ఇస్తున్నారు. ఇంతకుముందు మేము రోజుకు దాదాపు 60 నుండి 70 హండీల బిర్యాని సిద్ధం చేసే వాళ్ళమని బర్డ్ ఫ్లూ భయంతో చికెన్ బిర్యాని విక్రయా లు తగ్గిపోయి కేవలం రోజుకు ఐదు ఉండి పది హండీలు సిద్ధం కావడం కష్టంగా మారిందని హోటల్ నిర్వాహకులు అంటున్నారు. ప్రస్తుతం మటన్ బిర్యానీ కి గిరాకీ పెరి గిందని పోచమ్మ మైదాన్ సమీపంలోని ఓ ప్రముఖ హోటల్ యజమాని తెలిపారు. చికెన్ బిర్యాని అంటేనే ప్రజలు భయపడుతున్నారని హోటల్ యజ మానులు వాపోతున్నారు. 100 డిగ్రీల సెంటీగ్రేడ్ వద్ద ఉడికించి చికెన్ తింటే ఎటువంటి ప్రమాదం లేదని గత కొన్ని రోజుల నుండి పత్రికల్లో టీవీల్లో ఆరోగ్య నిపుణులు చెబుతున్నప్పటికీ ప్రజలు ధైర్యం చేయలేక పోతున్నారు. చాలావరకు చికెన్ తో చేసిన వంటకాలే ఎక్కువగా అమ్మకాలు జరుగుతుంటాయి. ఇప్పుడు చికెన్ కు సంబంధించిన వంటకాలకు సేల్స్ లేక మి గిలిపోతున్నాయని చిన్న పెద్ద హోటల్స్, రెస్టారెంట్ల యజమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.





## ఖోఖో వరల్డ్ కప్-2025 గెలిచిన
# భారత జట్టు సభ్యుల్లో ఆదిలాబాద్ తపాల ఉద్యోగి
### ఆదిలాబాద్ లో ఘన స్వాగతం పలికిన పోస్టల్ ఉద్యోగులు

**ఆదిలాబాద్, మహా :** సోమవారం ఖోఖో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో న్యూఢిల్లీలో భారత్ , నేపాల్ జట్ల మధ్య జరిగిన అంతర్జాతీయ ఖోఖో ఫైనల్ లో వరల్డ్ కప్ సొంతం చేసుకున్న భారత జట్టులో ఆదిలాబాద్ తపాల ప్రధాన కార్యాల యంలో తపాల సహాయకుడిగా పని చేస్తున్న శివారెడ్డి అటాకర్ గా ప్రాతినిధ్యం వహించారు. మొత్తం 21 దేశాలు పాల్గొన్న ఈ పోటీలలో న్యూ ఢిల్లీలో జనవరి 19న నేపాల్ తో జరిగిన ఫైనల్లో గెలిచి భారత్ ట్రోఫీ గెలుచుకుంది. శివారెడ్డి బెస్ట్ అటాకర్ గా గుర్తింపు పొందారు. ఆంధ్ర ప్రదేశ్ లోని బాపట్ల జిల్లా పంగలూరులో ఎస్ ఆర్ ఆర్ ఖోఖో అకాడమీ లో శిక్షణ పొందిన ఆయన 2022 లో స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగం పొందారు. 2018లో సీనియర్ స్టేట్ మెంట్ ట్రోఫీతో తన విజయ ప్రస్థా నం ప్రారంభించి ఇప్పటి వరకు 34 జాతీయ, 1 అంతర్జాతీయ పతకాలే కాకుండా 3 బంగారు, 4 వెండి, 8 కాంస్య పతకాలు గెలుచుకున్నారు. భారత్ కు కప్ సాధించి పెట్టిన అనంతరం తొలిసా రిగా ఆదిలాబాద్ కు విచ్చేసారు. ఈ సందర్భంగా సహోద్యోగులు, ఖోఖో అభిమానులు హర్షం వ్యక్తం చేస్తు ఆయనకు ఘన స్వాగతం పలికారు.



# జిల్లా బీజేపీలో అంతర్గత కలహాలు

- పార్టీలో తగిన గుర్తింపు లేదన్న భావనలో కొందరు
- పదవుల ఎంపికలో ప్రాధాన్యత లేదని మరికొందరి అసంతృప్తి
- పార్టీ కార్యక్రమాలకు దూరంగా నేతలు
- స్థానిక సంస్థల ఎన్నికల ముందు పార్టీకి పరేషాన్
- ఎమ్మెల్యే, ఎంపీ, జిల్లా అధ్యక్షుడు చక్కదిద్దుతారా ?



**ఆదిలాబాద్, మహా :** తెలంగాణా రాష్ట్ర శాసన సభా ఎన్నికల చరిత్రలో మొట్ట మొదటి సారి భారతీయ జనతా పార్టీ ఎనిమిది సీట్లు గెలిచి సత్తా చాటితే అందులో సగం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో గెలిచినవి కావడం విశేషం. గతంలో ఎన్నడూ సాధించనంత గొప్పగా ఉమ్మడి జిల్లాలోని ఆదిలాబాద్, నిర్మల్, ముథోల్, సిర్పూర్ నియోజక వర్గాలలో జెండా ఎగరేయడమే కాకుండా ఆదిలాబాద్ పార్లమెంట్ స్థానాన్ని సైతం తన ఖాతాలో వేసుకుని ఫుల్ జోష్ లో ఉంది. కాని ఆదిలాబాద్ జిల్లాలో ఆ జోష్ ఇప్పుడు పార్టీ క్యాడర్ లో కరువైంది.స్థానిక సంస్థల ఎన్నికలు తరుముకొస్తున్నవేళ ఆదిలాబాద్ జిల్లా బీజేపీలో అంతర్గత కలహాలు ఆపార్టీకి ఆందోళన కలిగిస్తున్నాయి. కొన్ని చోట్ల క్యాడర్ డీలా పడటం పార్టీలో ఆందోళన కలిగిస్తోంది.ప్రధానంగా పార్టీ పదవుల నియామకాల విషయంలో అసంతృప్తి లోలోన రగులుతోంది. పైకి చెప్పలేక పోయినా అంతర్గతంగా మథన పడుతున్నట్టు కనిపిస్తోంది. మరికొందరు బాహటంగానే అసంతృప్తి వెళ్లగక్కి పార్టీ కార్యక్రమాలకు అంటీముట్టనట్టుగా దూరంగా ఉంటే మరికొందరు రాజీనామాలు చేస్తూ పార్టీకే దూరమవుతున్నారు.

**నిరుత్సాహంలో సీనియర్లు**

జిల్లా బీజేపీ అధ్యక్ష పీఠం మార్పు నుండే అసంతృప్తి మొదలైంది. పాయల్ శంకర్ తర్వాత జిల్లా అధ్యక్ష పదవిని సీనియర్ నేతలు చిట్యాల సుహాసినిరెడ్డి, ఆదినాథ్, వేణుగోపాల్, జ్యోతిరెడ్డి ఆశించారు. కాని శంకర్ చక్రం తిప్పి వీరిలో ఎవరికి కాకుండా తన అనుచరుడు గుడిహత్నూర్ కు చెందిన పంతంగి బ్రహ్మానంద్ ను ఆ పదవి వరించేలా చేసారు.ఈ నియామకం సీనియర్లు అప్పటినుండే గుర్రుగా ఉన్నారు. ఒకరిద్దరు అడపాదడపా కనిపిస్తున్నా మరో ఇద్దరు మాత్రం పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. తిరిగి రెండోసారి కూడా ఆయననే కొనసాగించడంతో ఆశావహుల్లో అసంతృప్తి మరింత రగులుతోంది. కొనసాగింపు నిర్ణయంపై కనీస సమాచారం ఇవ్వకపోవడం, పోటీ పై ఆసక్తి ఉందా అని అడగకుండా నిర్ణయాలు తీసేసుకోవడంపై సీనియర్లు తమకేది గుర్తింపని వాపోతున్నారు. పార్టీ సిద్ధాంతాలను పక్కన పెట్టి ఇలా ఒంటెద్దు పోకడలా నిర్ణయాలు తీసుకోవడం సబబు కాదన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

**చాపకింద నీరులా అసంతృప్తి**

ఇదే కాకుండా పార్టీకి సంబంధించి తమకు కనీస సమాచారమూ కరవైందన్నది మండల పార్టీ అధ్యక్షుల ఆవేదన. దీంతో చాపకింద నీరులా అసంతృప్తి విస్తరిస్తోంది. నెల రోజుల క్రితమే కొన్ని మండలాలకు అధ్యక్షులను నియమిస్తూ పార్టీ నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. వీరి ఎంపిక విషయంలోనూ ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకున్నారన్న ఆరోపణలు కొన్ని మండలాల్లో విని పించాయి.. దీనికి తోడు ఎప్పటినుండో పార్టీ జెండా మోసిన పాత నాయకులను కాదని ఎన్నికల అనంతరం ఇతర పార్టీల నుండి కొత్తగా చేరిన వారికి అవకాశం కల్పించారన్న వాదనలు సైతం వినవస్తున్నాయి.ఇలా అధ్యక్షపదవి దక్కించుకున్న భీంపూర్ మండల బీజేపీ నూతన అధ్యక్షుడు అంకం అశోక్ ను ఆ మండల నాయకులు కార్యకర్తలు ఎంపీ గోడం నగేష్ కు వినతి పత్రం సైతం అందించడం ఈ వాదనలకు బలం చేకూర్చుతోంది. పార్టీలో మండల అధ్యక్షులకు తగిన గౌరవం ఇవ్వడంలేదంటూ పార్టీకి సంబంధించిన కార్యక్రమాల సమాచారం సైతం తెలపడం లేదంటూ కొందరి ఆరోపణ. అటు నేరడిగొండ మండల అధ్యక్షుడు సాబ్లే సంతోష్ సింగ్ ఇదే కారణంతో పార్టీకి రాజీనామా చేసి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు.పార్టీ లో కొన్ని నిర్ణయాల విషయంలో తగిన సమాచారం ఇవ్వకుండా పట్టించుకోకుండా వ్యవహరించారని ఆవేదనతో విషయాన్నిపెద్దల దృష్టికి చేర్చినా ఫలితం కనబడలేదని సంతోష్ సింగ్ తన రాజీనామా లో వివరించారు. ప్రస్తుతం ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల మండల ఇంచార్జిల నిమామకం విషయంలోనూ బీజేపీ నాయకులు కార్యకర్తలు తీవ్ర నిరాశలో ఉన్నారన్నది టాక్.

**పట్టణంలోనూ అంతే..**

ఇవే కాకుండా ఇక ఆదిలాబాద్ పట్టణం విషయానికొస్తే ఈ అసంతృప్త జ్వాలలు మరింత ఎక్కువే కనిపిస్తాయి.అసంతృప్తుల బాధ లేకుండా పట్టణానికి ముగ్గురు అధ్యక్షులను నియమిద్దామని భావించడం దీనిపై పలువురినుండి అభ్యంతరాలు వ్యక్తం కావడంతో ఆసంఖ్య రెండు కు చేరింది. జిల్లా లో తొలిసారి ఇద్దరు అధ్యక్షులను నియమిస్తూ పార్టీ నిర్ణయం తీసుకోవడం క్యాడర్ ను ఆశ్చర్యానికి గురి చేస్తోంది.. ప్రస్తుతం పట్టణ అధ్యక్షులుగా ఉన్న వేదవ్యాస్, గంద్రత్ మహేందర్ లు సైతం పార్టీ వ్యవహారాల్లో తలదూర్చడం లేదని తెలుస్తోంది.మరోవైపు మాజీ పట్టణ అధ్యక్షుడు లాలా మున్నా సైతం దూరాన్నే పాటిస్తున్నారు. ఇలా పార్టీలో సీనియర్ లకు కీలక నేతకు మధ్య దూరం పెరిగిపోతుందన్న టాక్ వినిపిస్తోంది. మరోవైపు ఎలాంటి పదవులులేని ఓ నాయకుడికిస్తున్నప్రాధాన్యత సైతం నేతల్లో అసంతృప్తికి ఆజ్యం పోస్తోంది. మొత్తానికి స్థానిక సంస్థల ఎన్నికల ముంగిట బీజేపీలో నెలకొన్నఈ అసంతృప్తిని ఎంపీ గోడం నగేశ్, ఎమ్మెల్యే పాయల్ శంకర్ ,జిల్లా అధ్యక్షుడు బ్రహ్మానంద్ ఎలా చల్లార్చుతారో వేచి చూడాలి.

## గోల్డ్ లోన్ కార్యాలయాన్ని ప్రారంభించిన తోట బాబన్న



**వరంగల్, మహా:** వరంగల్ చౌరస్తాలో కీర్తన గోల్డ్ లోన్ కార్యాలయంను వరంగల్ తూర్పు నియోజకవర్గం మెట్ల బావి ధనమై సమ్మ టెంపుల్ అధ్యక్షులు తోట బాబన్న ప్రారంభించారు. రాష్ట్ర స్థాయిలో ప్రారంభమైన కీర్తన గోల్డ్ లోన్ సంస్థ వరంగల్లో మూడవ బ్రాంచి ప్రారంభం అయినట్లు తెలిపారు. నగరంలో అనాది కారికంగా రకరకాల వందల లోన్ కంపెనీలు వెలుబడి ఇష్టానుసారంగా వడ్డీలు వసూల్ చేస్తున్నాయని సామాన్యులకు అత్యవసర సమయాల్లో అన్ని అనుమతులున్నా కీర్తన గోల్డ్ లోన్ లాంటి సంస్థలు ప్రజల నమ్మకాన్ని కాపాడుకుంటూ సామాజిక బాధ్యతతో ఇలాంటి సంస్థలు నడప గలిగితే ఎంతో ఉపయోగ కరంగా ఉంటుందని ఆశభావం వ్యక్తం చేశారు.

## ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడి కుటుంబానికి పరామర్శ



**వరంగల్, మహా:** భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు కందిమల్ల మహేష్ నానమ్మ కందిమల్ల మల్లమ్మ 110 సంవత్సరాల వృద్ధురాలు బుధవారం మృతి చెందిన విషయం తెలుసుకొని పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అంతిమయాత్ర లో పాల్గొన్న బిజెపి రాష్ట్ర నాయకులు వరంగల్ అర్బన్ కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు, జిల్లా నాయకులు డాక్టర్ వన్నాల వెంకటరమణ.

# లక్ష్యాలను చేరుకోవాలంటే ఇష్టపడి చదవాలి

## వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**వరంగల్, మహా:** అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవడానికి ఇష్టపడి బాగా చదువుకొని బంగారు భవిష్యత్తు ను నిర్మించుకోవాలని పదవ తరగతి విద్యార్థులకు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద హితవు పలికారు. బుధవారం సాయంత్రం వరంగల్ నగరంలోని ఖిలా వరంగల్ అరెల్లి బుచ్చయ్య ప్రభుత్వ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ సత్య శారద ఆకస్మిక సందర్శించి 10వ తరగతి విద్యార్థులకు భోదిస్తున్న ప్రత్యేక తరగతులు, అందిస్తున్న స్నాక్స్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పదవ తరగతి విద్యార్థులకు పరీక్షలపై అవగాహనా కల్పించారు. తరగతి గది లో విద్యార్థులను పలు సబ్జెక్టుల్లో ప్రశ్నలు అడిగి జవాబులు రాబట్టారు. పదిలో, పదికి పది పాయింట్లు సాధించాలని కోరారు. మీరు పది సంవత్సరాల తరువాత ఎటువంటి ఉద్యోగంలో స్థిరపడాలని అనుకుంటున్నారో , ఆ ఆలోచన కు ఇప్పుడే అంకురార్పణ చేసేసుకోవాలని అన్నారు . జీవితంలో నిలదొక్కుకొనేందుకు పదవ తరగతి పరీక్షలు ఓ మైలురాయి అని అన్నారు . ప్రణాళిక బద్ధంగా చదివి ఉత్తమ ఫలితాలు సాదించాలని సూచించారు . విద్యార్థులు చదువును నిర్లక్ష్యం చేయకుండా, లక్ష్యాన్ని నిర్దేశించుకుని పట్టుదల తో బాగా చదివి ఉన్నత స్థానాలలో నిలబడి ఇతరులకు స్ఫూర్తిగా నిలవాలని అన్నారు. కష్టపడుతూ ,ఇష్టపడి చదువుకోవాలని అన్నారు . విద్యార్థులు క్రమశిక్షణ, సమయపాలన పాటిస్తూ పదవ తరగతి పరీక్షల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించాలని అన్నారు. అనంతరం విద్యార్థులకు పరీక్షలు రాసే ప్యాడ్ లను కలెక్టర్ అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అధికారులు బుధవారం సాయంత్రం జిల్లాలోని 125 ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి ప్రత్యేక క్లాసుల నిర్వహణ, సాయంత్రం విద్యార్థులకు అందిస్తున్న స్నాక్స్ ను పరిశీలించి విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంచేలా ప్రోత్సహించడం జరిగిందన్నారు. పదవ తరగతి విద్యార్థులకు బోర్డు పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో ప్రతి విద్యార్థి పై దృష్టి సారించి వారు ఉన్నత మార్కులు సాధించే దిశగా సన్నాహాలు చేయాలని ఇప్పటికే పాఠశాల యాజమాన్యాలకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ ఓ విజయలక్ష్మి, తహసీల్దార్ నాగేశ్వరరావు, ఎం ఈ ఓ ఉపాధ్యాయులు , తదితరులు పాల్గొన్నారు.

## రోజూ ఉదయం, సాయంత్రం జీలకర్రను నానబెట్టిన నీళ్లను తాగితే ఏం జరుగుతుందో తెలుసా..?



**మహా:** రోజూ ఉదయం నిద్ర లేచిన వెంటనే చాలా మంది టీ లేదా కాఫీ సేవిస్తుంటారు. కొందరు గోరు వెచ్చని నీళ్లను తాగుతుంటారు. ఉదయం పరగడుపునే గోరు వెచ్చని నీళ్లను తాగితే ఆరోగ్యానికి మేలు జరుగుతుంది. కానీ టీ, కాఫీలు మన ఆరోగ్యానికి హాని చేస్తాయి. కనుక ఉదయం పరగడుపున వీటిని తాగడం మానేయాలి. ఉదయం పరగడుపును నీళ్లను తాగలేని వారు జీలకర్రను నానబెట్టిన నీళ్లను తాగితే అనేక లాభాలను పొందవచ్చు. జీలకర్రను మనం తరచూ వంటల్లో ఉపయోగిస్తుంటాం. ఇది ఒక పోపు దినుసుగా ఉపయోగపడుతుంది. అయితే జీలకర్రలో ఎన్నో ఔషధ గుణాలు ఉన్నాయని ఆయుర్వేదం చెబుతోంది. ఈ క్రమంలోనే రాత్రంతా జీలకర్రను నానబెట్టిన నీళ్లను సేవిస్తుంటే అనేక ప్రయోజనాలు కలుగుతాయని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. ఈ నీళ్లను రోజుకు 2 సార్లు తాగితే ఇంకా మంచిదని వారు అంటున్నారు.

# ఆదిలాబాద్ లో ఘనంగా శివాజీ జయంతి వేడుకలు

- దప్పుచప్పుళ్ల నడుమ ప్రధాన రహదారిపై భారీ శోభాయాత్రలు
- ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొన్న కంది శ్రీనివాస రెడ్డి
- కేఎస్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ





**ఆదిలాబాద్ మహా :** ఆదిలాబాద్‌లో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతోత్సవాలు అంగరంగ వైభవంగా కన్నుల పండువగా జరిగాయి. మరాఠా ధిరిడే కుంబీ సమాజ్, హిందూ వాహిని, నవయువ శక్తి ఆధ్వర్యంలో వేర్వేరుగా వేడుకలను జరిపారు. పట్టణంలోని పురవీధుల్లో భారీ శోభా యాత్ర చేపట్టారు. ఈ శోభాయాత్రలో కేఎస్ ఆర్ ఫౌండేషన్ ఛైర్మన్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి పాల్గొన్నారు. ముందుగా శివాజీ మహా రాజ్ చిత్ర పటానికి పూజలు చేసి అనంతరం ర్యాలీ చేపట్టారు. స్థానిక డైట్ కళాశాల మైదానం నుండి మరాఠా ధిరిడే కుంబీ సమాజ్ ర్యాలీ నిర్వహించగా...గోపాలకృష్ణ మఠం నుండి హిందు వాహిణి నేతృత్వంలో శోభాయాత్ర సాగింది. వినాయక్‌చౌక్, అశోక్‌రోడ్, గాంధీచౌక్, అంబేద్కర్ చౌక్ మీదుగా శివాజీ చౌక్ లో ముగిసింది. డీజేలు దప్పుచప్పుళ్ల మధ్య హిందూ బంధువులు సందడి చేశారు.కాషాయ జెండాలు చేతబట్టి దారి పొడవునా జై భవానీ.. జై శివాజీ అంటూ నినాదాలతో హోరెత్తించారు. మహిళలు, పురుషులు సంప్రదాయ దుస్తులు ధరించి తలకు టోపీలు ధరించి డీజే పాటలకు అనుగుణంగా నృత్యాలు చేస్తూ అలరించారు. ర్యాలీలో భజన కీర్తనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. పలు హిందూ సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున జరిగిన ర్యాలీతో పట్టణంలో సందడి వాతావరణం నెలకొంది. ప్రధాన కూడళ్ల వద్ద కెఆస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేపట్టారు. కంది శ్రీనివాసరెడ్డి స్వయంగా మజ్జిగ వితరణ చేసారు. ఈ కార్యక్రమంలో హిందూబంధువులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఛత్రపతి శివాజీ చిత్రపటానికి ఘన నివాళులు



**మంచాల, మహా:** ఛత్రపతి శివాజీ చిత్రపటానికి ఘన నివాళులు అర్పించిన నియోజకవర్గం అధ్యక్షులు వెదిరె సికిందర్ రెడ్డి. మంచాల మండల పరిధి ఆరుట్ల గ్రామంలో, హిందూ సేన ఆధ్వర్యంలో నిర్వహించిన ఛత్రపతి శివాజీ జయంతి కార్యక్రమంలో పాల్గొని ఘన నివాళులు అర్పించిన ఇబ్రహీంపట్నం నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వెదిరె సికిందర్ రెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శివాజీ మహారాష్ట్రలోని జున్నర్ పట్నంకి సమీపంలో శివనేరి కోటలో షాహాజీ, జిజియాబాయి దంపతులకు జన్మించాడు. బాల్యం నుండి యుద్ధ విద్యలు నేర్చుకొని పశ్చిమ భారతదేశాన మరాఠా సామ్రాజ్యాన్ని నెలకొల్పి మొఘల్ సామ్రాజ్యాన్ని ఎదురించి ఛత్రపతి బిరుదు పొందాడు. యుద్ధ తంత్రాలలో మాత్రమే కాకుండా పరిపాలనా విధానంలో కూడా శివాజీ భారతదేశ రాజులలో అగ్రగణ్యుడు కావున యువత అతని ఆదర్శంగా తీసుకోని, విజయతీరాల వైపు అడుగులు వేయాలని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ అనంగాళ్ల యాదయ్య, మాజీ ఎంపీటీసీ లాలగారి శ్రీకాంత్, బత్తుల రాజు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దసరామోని అశోక్, నరేందర్ రెడ్డి, మహేష్ చారి తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాజపాకు పట్టభద్రుల పూర్తి మద్దతు

## మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్





**వరంగల్, మహా:** వరంగల్ ఖమ్మం నల్గొండ, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ప్రచారంలో భాగంగా బుధవారం వరంగల్ నగరంలోని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎర్రబెల్లి ప్రదీప్ నివాసంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా..మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ తో పాటు బిజెపి రాష్ట్ర, జిల్లా ముఖ్య నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా విద్యా సంఘాలు, విద్యాసంస్థలు పట్టభద్రులు బిజెపి పార్టీ అభ్యర్థికి సంపూర్ణ మద్దతు తెలుపుతున్నారని ఆయన హర్షం వ్యక్తం చేశారు. గత 10 సంవత్సరాల బి ఆర్ ఎస్ పాలనలో విద్య వ్యవస్థలను కేసీఆర్ భ్రష్టు పట్టించారని ఇప్పుడు అదే తరహాలో కాంగ్రెస్ నడుస్తోందని బి ఆర్ఎస్ కు పట్టిన గతే కాంగ్రెస్ పార్టీకి పడుతోందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో నేషనల్ హైవేలు ఔటర్ రింగ్ రోడ్లు శరవేగంగా అభివృద్ధి చెందుతున్నాయని అలాగే పార్లమెంట్ చట్టం ప్రకారం భూ నిర్వాసితులకు 3రెట్లు ల్యాండ్ అక్యువేషన్ అధికంగా ఇవ్వాల్సి ఉంటుందని ఇందుకు భిన్నంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ధ్వజమెత్తారు. ముఖ్యంగా నేషనల్ హైవే కోసం సేకరించే భూములను రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాలని ఇందుకు భిన్నంగా తెలంగాణ రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వమే డబ్బులు చెల్లిస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా గ్రీన్ ఫిల్డ్ భూ సేకరణలో భూ నిర్వాసితులు, రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రీన్ ఫిల్డ్ హై వే పనులు వేగంగా జరుగుతున్నప్పటికీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని ధ్వజమెత్తారు. అంతేకాకుండా కేంద్రం పై బురద జల్లే ప్రయత్నం రాష్ట్ర ప్రభుత్వం చేస్తోందన్నారు. ఈ సందర్భంగా గ్రీన్ ఫీల్డ్ హైవే భూ సేకరణ విషయంలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాం సర్వే మళ్లీ నిర్వహించాలని లేదంటే రైతుల పక్షాన ఉవ్వెత్తున ఉద్యమిస్తామని అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీల పై ప్రజా పోరాటం చేస్తామని హెచ్చరించారు. ముఖ్యంగా దేశ వ్యాప్తంగా కులగణన చేసే పరిస్థితి లేదని కులగణనకు భాజపా వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ చేసిన కులగణనకు చట్టబద్ధత ఉందా అని ప్రశ్నించారు.. తమిళనాడులో సర్వే చేసిన విధంగా చేస్తే స్వాగతిస్తామని కాంగ్రెస్ ఇచ్చిన హామికి కట్టుబడి క్షేత్రస్థాయిలో కులగణన చేసి స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ఆంధ్రజ్యోతి దినపత్రిక కాపాడుతుందని అంటూనే ప్రభుత్వం చేసే అన్ని పనుల పై లెక్క చెప్పే రోజు తొందరలోనే వస్తుందన్నారు. ఎప్పటికైనా ప్రజల తరుపున కొట్లాడే పార్టీ భాజపానే అని పేర్కొన్నారు. ఈ సమావేశంలో వరంగల్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు, భాజాపా నేతలు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**కోస మెరుపు..**

ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా వరంగల్ నగరంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఎంపీ ఈటెల రాజేందర్ భాజపా అభ్యర్థి అయిన సరోత్తమ్ రెడ్డి గురించి క్షేత్రస్థాయిలో మాట్లాడకపోవడం గమనార్హం.

# స్వచ్ఛ సర్వేక్షన్-2024 లో ఉత్తమ ర్యాంకే లక్ష్యంగా పనిచేయండి



**వరంగల్, మహా:**స్వచ్ఛ సర్వేక్షన్2024 లో మెరుగైన ర్యాంకు లక్ష్యంగా పని చేయాలని బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే శానిటేషన్ అధికారులను ఆదేశించారు. బల్దియా ప్రధాన కార్యాలయంలో స్వచ్ఛ సర్వేక్షన్2024 లో ఉత్తమ ర్యాంకు సాధనే లక్ష్యంగా సానిటరీ అధికారులకు అవగాహన కోసం ఏర్పాటు చేసిన సమావేశంలో కమిషనర్ పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షన్2024 కు సంబంధించి కేంద్ర ప్రభుత్వం 54 ఇండికేటర్స్ 166 సబ్ ఇండికేటర్స్ లను లక్ష్యాలుగా సూచించడం జరిగిందని ఇందులో రోజు వారిగా వారం లో చేయాల్సిన కార్యక్రమాలను సూచించడం జరిగిందని సానిటరీ ఇన్స్పెక్టర్ లు ఇట్టి సమాచారం పై సమగ్ర అవగాహన కలిగి ఉండాలని వారి డివిజన్ లలో సానిటేషన్ కు చెందిన అవగాహన ర్యాలీలు తడి పొడి చెత్తను వేరు చేయడం ప్లాస్టిక్ నిషేధం తదితర అంశాల పై అవగాహన కల్పించడం తో పాటు ఫోటోలు వీడియో లు తీసుకొని స్వచ్ఛ భారత్ పోర్టల్ లో నమోదు చేసి డాక్యుమెంటేషన్ సమర్పణలు వీలుగా అందుబాటులో ఉంచుకోవాలని అంతే కాకుండా ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా తో పాటు ట్విట్టర్ ఫేస్ బుక్ ఇన్ స్టాగ్రాం వంటి సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం కల్పించాలని సి ఏం హెచ్ ఓ ఏం హెచ్ ఓ ల సహకారం తో 66 డివిజన్ ల వ్యాప్తం గా కార్యక్రమాలు నిర్వహించి విజయవంతం చేయాలని కమిషనర్ అన్నారు. ఈ కార్యక్రమంలో సి ఎం హెచ్ ఓ డాక్టర్ రాజారెడ్డి డిప్యూటీ కమిషనర్ లు ప్రసన్న రాణి రవీందర్ ఎంహెచ్ఓ డా. రాజేష్ టి ఏం సి రమేష్ శానిటరీ సూపర్ వైజర్ లు భాస్కర్ నరేందర్ తదితరులు పాల్గొన్నారు

# చోరీలకు పాల్పడుతున్న కిలాడీ దంపతుల అరెస్ట్

## ఇన్స్పెక్టర్ సతీష్ టీం ను అభినందించిన ఏసిపి



**హనుమకొండ, మహా:** రద్దీగా వున్న సమయాల్లో ఒంటరి మహిళలే లక్ష్యంగా చేసుకోని మహిళల మెడల్లో బంగారు అభరణాలు చోరీలకు పాల్పడుతున్న కిలాడి భార్యభర్తలను హనుమకొండ పోలీసులు బుధవారం అరెస్టు చేసారు. దంపతులను నుండి సుమారు ఏడు లక్షల యాభై వేల రూపాయల విలువగల 80.5 గ్రాముల బంగారు అభరణాలు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

**వివరాల్లోకెళ్తే..**

ఈ అరెస్టుకు సంబంధించి హనుమకొండ ఏసిపి దేవేందర్ రెడ్డి వివరాలను వెల్లడిస్తూ వరంగల్ జిల్లా నర్సంపేట మండల కేంద్రంలోని వడ్డెర కాలనీకి చెందిన భార్య భర్తలు బొంత జ్యోతి (30), బొంత కిషన్ (37) ఇరువురు రోజు వారి కూలీలుగా పనిచేసేవారు. దీని వలన వారికి వచ్చే అదాయం వారి ఇంటి ఖర్చులకు సరిపోకపోవడంతో కొద్ది కాలంగా ఇరువురికి ఆరోగ్య సమస్యలు ఎదురౌవ్వడంతో ఖర్చుల నిమిత్తం పరియచస్తుల వద్ద డబ్బును అప్పుగా తీసుకోవడం జరిగింది. తీసుకున్న అప్పును చెల్లించేందుకు వారికి వచ్చే అదాయం సరిపోకపోవడంతో అప్పు ఇచ్చిన వారి నుండి ఒత్తిళ్ళ రావడం ఈ ఘరానా దంపతులు సులభంగా డబ్బు సంపాదించాలను కున్నారు. ఇందుకోసం ఈ కిలాడీ జంట రద్దీగా వుంటే ఫ్లాట్‌ఫారం పై వున్న బస్సు ఎక్కె ఒంటరి మహిళా ప్రయాణికులే లక్ష్యంగా చేసుకోని చోరీ చేసేందుకు ఈ దంపతులు సిద్దపడ్డారు. చోరీలో భాగంగా ఘరానా దంపతులు పథకం ప్రకారం భర్త ముందుగా రద్దీగా ప్రయాణీకులు ఎక్కే ద్వారంలో ఎవరు ఎక్కకుండా బస్సు లొపలికి వెళ్ళేందుకు ఇబ్బంది పడుతున్నట్లుగా ద్వారంలో నిలబడి వుందే సమయంలో నిందితురాలు అయిన భార్య మహిళ మహిళల మెడల్లోని బంగారు అభరణాలు చోరీ చేసి అక్కడి తప్పించుకుని పారిపోయేవారు. ఇదే రీతిలో ఈ దంపతులు ప్రస్తుత ఫిబ్రవరి మాసంలో హనుమకొండ బస్టాండ్‌లో మూడు చోరీలకు పాల్పడి బంగారు అభరణాలు చోరీకి పాల్పడ్డారు. చోరీ చేసిన బంగారు ఆభరణాలను వారి ఇంటిలో భద్రపరిచేవారు. ఈ చోరీల పై ఫిర్యాదులు నమోదు చేసుకున్న హన్మకొండ పోలీసులు ప్రత్యేక దర్యాప్తు టీంను ఏర్పాటు చేయడం జరిగింది. పోలీసులకు అందుబాటులో వున్న టెక్నాలజీని వినియోగించుకోని నిందితులను గుర్తించడం జరిగింది. బుధవారం ఉదయం కిలాడీ దంపతులు చోరీ సోత్తును హనుకొండలోని ఎద్దైనా బంగారు దుకాణంలో అమ్మేందుకు చౌరస్తాకు రావడంతో అక్కడే పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీసులకు ఈ ఘరానా దంపతుల పై అనుమానంతో వారి వద్ద వున్న బ్యాగ్ ను తనీఖీ చేయగా అందులో బంగారు అభరణాలు గుర్తించిన పోలీసులు వారి అదుపులోకి తీసుకొని విచారించగా నిందితులు పాల్పడిన చోరీలను అంగీకరించారు. ఈ నిందితులను పట్టుకొవడంలో ఉత్తమ ప్రతిభ కబరిచిన హనుమకొండ ఇన్స్‌స్పెక్టర్ సతీష్, ఆడ్మిన్ ఎస్.ఐ అశోక్, డిటెక్టివ్ ఎస్.ఐ కిషోర్, హెడ్‌కానిస్టేబుళ్ళు రవూఫ్, నారాయణ, కానిస్టేబుళ్ళు మహేష్,వీరన్న, ఆశోక్, భాస్కర్, మహిపాల్ ను ఏసిపి అభినందించారు.

## విపరీతమైన కోపం వస్తుందా..?



**మహా:** కోపం అనేది మనకు కలిగే భావోద్వేగాల్లో ఒకటి. కోపం వస్తే ఒక్కొక్కరు ఒక్కోలా ప్రవర్తిస్తుంటారు. కొందరికి క్షణంలోనే పట్టరానంత కోపం వస్తుంది. దీంతో తమ ఎదురుగా ఏ వస్తువు ఉంటే దాన్ని విసిరేస్తారు. ఇంకొందరు కోపం వస్తే తలను దేనికైనా బాదుకుంటారు. కొందరు పెద్ద పెద్దగా అరుస్తారు. ఇంకా కొందరు పచ్చి బూతులు మాట్లాడుతారు. ఇవన్నీ చాలా మంది కోపాన్ని వ్యక్త పరిచేందుకు చేసే పనులు. అయితే ఇలా చేయడం వల్ల కోపం మరింత పెరుగుతుందే కానీ తగ్గదు అంటున్నారు శాస్త్రవేత్తలు. అమెరికాలోని ఓహియో స్టేట్ యూనివర్సిటీకి చెందిన పరిశోధకులు ఇదే విషయాన్ని చెబుతున్నారు. కోపం వచ్చినప్పుడు దాన్ని తగ్గించుకునే ప్రయత్నం చేయాలి కానీ పైన చెప్పిన విధాల్లో ఏ రకంగా కోపాన్ని వ్యక్తం చేసినా అది మరింత పెరుగుతుందే కానీ తగ్గదని వారు అంటున్నారు. ఈ క్రమంలోనే కోపాన్ని తగ్గించుకుని మైండ్‌ను రిలాక్స్ అయ్యేలా చేసుకునేందుకు వారు పలు సూచనలు చేస్తున్నారు. అవేమిటంటే..

## కజారియా నయా సెంటర్



**హైదరాబాద్:** దేశంలో అతిపెద్ద సిరామిక్ అండ్ విట్రిఫైడ్ టైల్ తయారీసంస్థ కజారియా..హైదరాబాద్‌లో అతిపెద్ద ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌ను ప్రారంభించింది. 15 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన ఈ సెంటర్ అన్ని రకాల టైల్స్ లభించనున్నాయని కంపెనీ ఎండీ రిషీ కజారియా తెలిపారు. టైల్స్, బాత్, శానిటరీవేర్ ఉత్పత్తులను ప్రతీ కుటుంబానికి అందించడం లక్ష్యంలో భాగంగా ఈ సెంటర్‌ను నెలకొల్పినట్లు చెప్పారు.

### స్టార్టప్‌లకు బ్రెజిల్ దన్ను

హైదరాబాద్, ఫిబ్రవరి 18(నమస్తే తెలంగాణ): స్టార్టప్‌ల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకున్నది. దేశీయ స్టార్టప్‌లకకు అంతర్జాతీయ స్థాయిలో ప్రచారం కల్పించాలనే ఉద్దేశంతో టీహబ్.. బ్రెజిల్‌కు చెందిన గోయాస్ హబ్‌తో అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకున్నది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సమక్షంలో టీ హబ్ ఫౌండేషన్ సీఈవో సుజిత్, గోయాస్ స్టేట్ సైన్స్ టెక్నాలజీ అండ్ ఇన్నోవేషన్ సెక్రటరీ జోస్ ఫ్రెడెరికో లైరా నెట్టో ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు. ఈ ఒప్పందంతో తెలంగాణ స్టార్టప్‌లకు బ్రెజిల్‌లో, అలాగే బ్రెజిల్ స్టార్టప్‌లకు ఇక్కడ అవకాశాలు లభించనున్నట్లు అధికారులు తెలిపారు. ప్రధానంగా కృత్రిమ మేధస్సు, ఐటీ, అగ్రిటెక్, హెల్త్ కేర్, బయోటెక్, మైనింగ్ తదితర రంగాల్లో పరస్పర సహకారం ఉంటుందని వారు వివరించారు.

## టీవీఎస్ 2025 ఎడిషన్ రోనిన్ బైకు

### ప్రారంభ ధర రూ.1.35 లక్షలు

**చెన్నై:** ప్రముఖ ద్విచక్ర వాహన సంస్థ టీవీఎస్ మోటర్.. దేశీయ మార్కెట్‌కు మరో వాహనాన్ని పరిచయం చేసింది. 2025 ఎడిషన్‌గా విడుదల చేసిన 225 సీసీ మోటర్‌సైకిల్ 'రోనిన్'లో భద్రత ఫీచర్లను అప్‌గ్రేడ్ చేసింది. రెండు రంగుల్లో లభించనున్న ఈ బైకు ప్రారంభ ధర రూ.1.35 లక్షలుగా నిర్ణయించింది. డ్యూయల్ చానెల్ ఏబీఎస్ రకం మాడల్ రూ.1.59 లక్షలు. ఈ ధరలు చెన్నై షోరూంనకు సంబంధించినవి. 225.9 సీసీ ఇంజిన్‌తో తయారైన ఈ బైకు 20.4 పీఎస్‌ల శక్తినివ్వనన్నది. టెక్నాలజీ పరంగా భారీ మార్పులు చేసిన సంస్థ..ఈ బైకును యువతకు నచ్చే విధంగా డిజైన్ చేసినట్లు వెల్లడించింది. స్టైలిష్, రైడింగ్ పరంగా కొన్ని మార్పులు చేసినట్టు కంపెనీ పేర్కొన్నది. ఈ మాడల్‌తో సేల్స్ పెరుగు తాయన్న ఆశాభావాన్ని సంస్థ కనబరుస్తున్నది.







## ఎన్‌ఎస్‌ఈ విలువ రూ.4.7 లక్షల కోట్లు

### గత ఏడాది 201 శాతం వృద్ధి


**ముంబై:** నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్‌ఎస్‌ఈ) విలువ రూ.4.7 లక్షల కోట్లకు చేరిందని ఓ తాజా నివేదిక పేర్కొన్నది. దేశంలోని అతిపెద్ద ఈక్విటీ మార్కెట్ వేదికల్లో ఒకటైన ఎన్‌ఎస్‌ఈ.. త్వరలో ఇనీషియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపీవో)కు రాబోతున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో భారతీయ స్టాక్ మార్కెట్లలో నమోదైన, నమోదుకాని 500 భారీ సంస్థలతో బుర్గండి ప్రైవేట్ హురున్ ఇండియా 2024కుగాను ఓ జాబితాను తీసుకొచ్చింది. ఇందులో గత ఏడాది ఎన్‌ఎస్‌ఈ విలువ ఏకంగా 201 శాతం పుంజుకున్నట్టు తేలింది. ఇక దేశంలో అత్యంత విలువైన కంపెనీల్లో ఎన్‌ఎస్‌ఈ 10వ స్థానంలో ఉన్నది. గత ఆర్థిక సంవత్సరం (2023 24) ఎన్‌ఎస్‌ఈ స్థూల ఆదాయం 28 శాతం పుంజుకొని రూ.16,352 కోట్లుగా నమోదైంది. పన్ను అనంతర లాభం 51 శాతం ఎగిసి రూ.8,306 కోట్లుగా ఉన్నది. కాగా, ఇటీవలే లిస్టింగ్ ప్రక్రియను మొదలుపెట్టిన ఎన్‌ఎస్‌ఈ.. మార్కెట్ రెగ్యులేటర్ సెబీకి దరఖాస్తు చేసుకున్నది. పబ్లిక్ ఇష్యూలో 10 శాతం వాటాలను విక్రయించే వీలున్నట్టు అంచనా.

### రిలయన్స్ టాప్

రూ.17.5 లక్షల కోట్ల విలువతో ముకేశ్ అంబానీకి చెందిన రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (ఆర్ఐఎల్) హురున్ జాబితాలో అగ్రస్థానంలో ఉన్నది. రూ.16.1 లక్షల కోట్లతో టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) రెండో స్థానంలో ఉండగా, 30 శాతం వృద్ధిని సాధించినట్టు హురున్ పేర్కొన్నది. గ్రూప్‌లవారీగా చూస్తే.. టాటా గ్రూప్ విలువ 37 శాతం వృద్ధితో రూ.32.27 లక్షల కోట్లుగా ఉన్నది. రిలయన్స్ గ్రూప్ రూ.19.71 లక్షల కోట్లుగా ఉంటే.. గౌతమ్ అదానీ గ్రూప్ విలువ రూ.13.40 లక్షల కోట్లుగా తేలింది. ఇక ఈసారి జాబితాలో చోటు దక్కించుకున్న 500 కంపెనీల్లో ప్రతీదాని విలువ బిలియన్ డాలర్లపైనే. ఈ మొత్తం కంపెనీల వాల్యూ కూడా 3.8 ట్రిలియన్ డాలర్లను తాకింది. రెవిన్యూ ట్రిలియన్ డాలర్లుగా ఉంటే.. లాభం రూ.8 లక్షల కోట్లుగా ఉన్నది. పన్నులు రూ.2.2 లక్షల కోట్లుగా ఉండగా.. ఉద్యోగులు 85 లక్షల మంది ఉన్నారు.

## భారత్‌లో అత్యంత విలువైన కంపెనీగా రిలయన్స్..

### హురున్ జాబితాలో వరుసగా నాలుగోసారి..!




రిలయన్స్ ఇండస్ట్రీస్ (RIL) వరుసగా నాలుగో ఏడాది భారత్‌లో అత్యంత విలువైన కంపెనీగా నిలిచింది. కంపెనీ రూ.17. 5లక్షల కోట్లతో బర్గండి ప్రైవేట్, హురున్ ఇండియా 500 జాబితాలో అగ్రస్థానంలో నిలిచింది. టీసీఎస్ కంపెనీ రూ.16.1లక్షల కోట్లతో రెండోస్థానంలో, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ రూ.14.2లక్షల కోట్లతో మూడోస్థానంలో ఉన్నది. రిలయన్స్ వాల్యుయేషన్ ఏడాదిలో 12శాతం పెరగ్గా.. టీసీఎస్ వాల్యుయేషన్ 30శాతం, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ 26శాతం పెరిగింది. మోతీలాల్ ఓస్వాల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ వాల్యుయేషన్ పరంగా అత్యధికంగా లాభపడింది. సంవత్సరంలో విలువ 297శాతం పెరిగింది. అలాగే, ఐనాక్స్ విండ్, జెప్టో వాల్యుయేషన్ సైతం దాదాపు మూడు రెట్లు పెరిగాయి. భారతీయ ఎయిర్‌టెల్ రెండుస్థానాలు ఎగబాకి.. తొలిసారిగా తొలి ఐదుస్థానంలోకి దూసుకెళ్లింది. కంపెనీ విలువ 75శాతం పెరిగి.. రూ.9.74లక్షల కోట్లకు చేరింది. మరో వైపు ఐపోపీకి సన్నాహాలు చేస్తున్న ఎన్‌ఎస్‌ఈ సంస్థ విలువ రూ.4.7లక్షల కోట్లతో అన్‌లిస్టెడ్ కంపెనీల్లో అగ్రస్థానంలో ఉన్నది. సీరం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా, జోహో, జెరోధా, మేఘా ఇంజినీరింగ్, పార్లే ప్రొడక్ట్స్, ఇంటాస్ ఫార్మా, డ్రీమ్ 11, రేజర్ పే, అమాల్గమేషన్ ఆ తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. 2024 బర్గుండి ప్రైవేట్ హురున్ ఇండియా 500 కంపెనీల మొత్తం విలువ రూ.324 లక్షల కోట్లు (సుమారు 3.8 ట్రిలియన్ డాలర్లు). ఇది భారత్, యూఏఈ, ఇండోనేషియా, స్పెయిన్ ఆర్థిక వ్యవస్థల మొత్తం జీడీపీ కంటే ఎక్కువ. టాప్ 10 కంపెనీల మొత్తం విలువ సౌదీ అరేబియా జీడీపీ కంటే ఎక్కువకావడం గమనార్హం.



## దేశం-విదేశం NATIONAL-INTERNATIONAL





## ముడా కేసులో సిద్ధరామయ్యకు భారీ ఊరట..


### ఎలాంటి ఆధారాలు లేవన్న లోకాయుక్త

కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు భారీ ఊరట కలిగింది. మైసూర్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (MUDA) భూకుంభకోణంలో ఆయనకు అవినీతి నిరోధక సంస్థ లోకాయుక్త క్లీన్ చీట్ ఇచ్చింది. ముడా కేసులో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఆయన భార్యతో పాటు ఇతరులకు వ్యతిరేకంగా ఎలాంటి ఆధారాలు లభించలేదని లోకాయుక్త పోలీసులు ప్రకటించారు. ముడా భూముల కేటాయింపుల వివాదంలో కోట్లాది రూపాయల విలువైన భూములను తన భార్య పార్వతికి దక్కేలా సీఎం సిద్ధరామయ్య కుట్ర చేశారంటూ సమాచార హక్కు చట్టం కార్యకర్తలు టీజే అబ్రహం, ఎస్పీ ప్రదీప్, స్నేహమయి కృష్ణ ఆరోపించిన విషయం తెలిసిందే. ఈ ఆరోపణలపై గవర్నర్ విచారణకు అనుమతించారు. సామాజిక కార్యకర్తల వినతి మేరకు రాష్ట్ర గవర్నర్ థావర్ చంద్ గెహ్లాట్.. సీఎం సిద్ధరామయ్యపై విచారణకు అనుమతి ఇవ్వడం రాజకీయాల్లో సంచలనం సృష్టించింది. సీఎం సిద్ధరామయ్య భార్య పార్వతికి మైసూర్‌లోని కేసరే గ్రామంలో మూడెకరాల భూమి ఉంది. ఆ భూమిని ఆమెకు సోదరుడు మల్లికార్జున్ గిఫ్ట్‌గా ఇచ్చారు. ఆ భూమిని అభివృద్ధి చేసేందుకు ముడా స్వాధీనం చేసుకుంది. పరిహారం కింద 2021లో పార్వతికి దక్షిణ మైసూర్‌లో కీలకమైన విజయనగర్‌లో 38,238 చదరపు అడుగుల ప్లాట్లను ప్రభుత్వం కేటాయించింది. పరిహారం కింద ఇచ్చిన ప్లాట్ల మార్కెట్ విలువ కేసరేలో స్వాధీనం చేసుకున్న భూమి విలువకంటే ఎక్కువగా ఉంటుందని బీజేపీ ఆరోపించింది. భూ కేటాయింపుల్లో దాదాపు రూ.45కోట్ల వరకు ప్రభుత్వానికి నష్టం కలిగించినట్లుగా ఆరోపణలున్నాయి. ఈ కుంభకోణంలో సీఎం సిద్ధరామయ్య, ఆయన భార్య, కుమారుడు ఎస్ యతీంద్రతో సహా పలువురు సీనియర్ ముడా అధికారులు అక్రమాలకు పాల్పడినట్లుగా ఆరోపణలు వచ్చాయి.

## మరో మెడికల్ కాలేజీలో ర్యాగింగ్..

### కశ్మీర్ స్టూడెంట్‌ను కొట్టిన సీనియర్లు

**బెంగళూరు:** మరో మెడికల్ కాలేజీలో ర్యాగింగ్ సంఘటన వెలుగులోకి వచ్చింది. జమ్ముకశ్మీర్‌కు చెందిన జూనియర్ స్టూడెంట్‌ను సీనియర్లు కొట్టారు. అతడ్ని హింసించటంతోపాటు బలవంతంగా క్షమాపణలు చెప్పించారు. స్థానికులమైన తాము అతడి భవిష్యత్తును భయానకంగా చేస్తామని హెచ్చరించారు. కర్ణాటకలోని విజయపుర జిల్లాలో ఈ సంఘటన జరిగింది. స్థానిక అల్ అమీన్ మెడికల్ కాలేజీలో జమ్ముకశ్మీర్‌లోని అనంతనాగ్‌కు చెందిన హమీమ్, ఎంబీబీఎస్ రెండో సంవత్సరం చదువుతున్నాడు. ఫిబ్రవరి 18న సాయంత్రం ఆ కాలేజీ ఆవరణలో 2019, 2022 బ్యాచ్‌ల మధ్య క్రికెట్ మ్యాచ్ జరిగింది. కాగా, క్రికెట్ ప్లేయర్ అయిన హమీమ్ ఆ మ్యాచ్ చూసేందుకు అక్కడకు వెళ్లాడు. అయితే బౌండరీ లైన్ బయట ఉండాలని ఒక సీనియర్ స్టూడెంట్ ఆదేశించాడు. అక్కడకు వెళ్లిన అతడ్ని కొందరు సీనియర్లు అడ్డుకున్నారు. సీనియర్ల క్రికెట్ మ్యాచ్ చూడటాన్ని నిలదీశారు. అక్కడి నుంచి వెళ్లిపోవాలని చెప్పారు. నిరాకరించిన హమీమ్‌పై ర్యాంగింగ్‌కు పాల్పడ్డారు. పాటలు పాడాలని, డ్యాన్స్ చేయాలని బలవంతం చేశారు. ఒక కారులోకి ఎక్కించేందుకు ప్రయత్నించారు. మరోవైపు సీనియర్ల ర్యాగింగ్‌ను రికార్డ్ చేసేందుకు హమీమ్ ప్రయత్నించాడు. ఈ నేపథ్యంలో అతడ్ని మరింతగా హింసించారు. ఆ రాత్రి సుమారు ఎనిమిది మంది సీనియర్లు హమీమ్ హాస్టల్ రూమ్‌కు వెళ్లారు. అతడ్ని దారుణంగా కొట్టారు. బలవంతంగా క్షమాపణలు చెప్పించారు. 'నీకు ఇంకా నాలుగు సంవత్సరాలు ఇక్కడ ఉన్నాయి. మేం స్థానికులం. నీ జీవితాన్ని ఎంత భయంకరంగా మార్చగలమో ఊహించుకో' అని అతడ్ని హెచ్చరించారు. కాలేజీలో ఇకపై అతడు క్రికెట్ ఆడకూడదని వార్నింగ్ ఇచ్చారు. కాగా, హమీమ్‌పై సీనియర్ల ర్యాగింగ్, దాడిని జమ్ము కశ్మీర్ స్టూడెంట్స్ అసోసియేషన్ జాతీయ కన్వీనర్





నాసిర్ ఖుయేహామి ఖండించారు. సీఎం సిద్ధరామయ్య జోక్యం చేసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరుగకుండా సంబంధిత సీనియర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## అమిత్ షా కుమారుడిగా నమ్మించి..

### బీజేపీ ఎమ్మెల్యే నుంచి రూ.5 లక్షలు డిమాండ్

**డెహ్రాడూన్:** కేంద్ర హోంమంత్రి అమిత్ షా కుమారుడిగా నమ్మించేందుకు ఒక వ్యక్తి ప్రయత్నించాడు. అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ చైర్మన్ జై షా పేరుతో బీజేపీ ఎమ్మెల్యేకు ఫోన్ చేశాడు. పార్టీకి ఫండ్ కోసం రూ.5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశాడు. అనుమానించిన ఆ ఎమ్మెల్యే పోలీసులకు ఫిర్యాదు చేశాడు. బీజేపీ పాలిత ఉత్తరాఖండ్‌లో ఈ సంఘటన జరిగింది. ఫిబ్రవరి 16న హరిద్వార్‌లోని రాణిపూర్‌కు చెందిన బీజేపీ ఎమ్మెల్యే ఆదేశ్ చౌహాన్‌కు గుర్తు తెలియని నంబర్ నుంచి ఫోన్ వచ్చింది. అమిత్ షా కుమారుడు జై షాగా పరిచయం చేసుకున్నాడు. పార్టీ నిధికి రూ.5 లక్షలు విరాళం ఇవ్వాలని అడిగాడు. ఆ ఎమ్మెల్యే అనుమానం వ్యక్తం చేయగా డబ్బులు ఇవ్వకపోతే సోషల్ మీడియాలో పరువు తీస్తానని ఆ వ్యక్తి బెదిరించాడు. కాగా, బీజేపీ ఎమ్మెల్యే ఆదేశ్ చౌహాన్ తన పీఆర్వో ద్వారా పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో వారు వెంటనే స్పందించారు. మొబైల్ ఫోన్ నంబర్ ద్వారా నిందితుడి ఆచూకీని గుర్తించారు. ఘాజియాబాద్, ఢిల్లీలోని పలు ప్రాంతాల్లో రైడ్ చేశారు. 19 ఏళ్ల ప్రియాంషు పంత్‌ను ఢిల్లీలో, హర్యానాలోని రుద్రపూర్‌లో ఉవేష్




అహ్మద్‌ను అరెస్ట్ చేశారు. పరారీలో ఉన్న గౌరవ్ నాథ్ కోసం వెతుకున్నారు.

మరోవైపు నైనిటాల్ ఎమ్మెల్యే సరితా ఆర్య, రుద్రపూర్ ఎమ్మెల్యే శివ్ అరోరాలను మంత్రులుగా చేస్తామని హామీ ఇచ్చి వారి నుంచి కూడా డబ్బులు వసూలు చేయడానికి నిందితులు ప్రయత్నించినట్లు పోలీస్ అధికారి తెలిపారు. లగ్జరీ లైఫ్ కోసం బీజేపీ ఎమ్మెల్యేల నుంచి డబ్బులు డిమాండ్ చేసేందుకు వారు ప్లాన్ వేసినట్లు వెల్లడించారు.

## సీఈసీ, ఈసీల నియామకంపై సుప్రీంకోర్టులో పిటిషన్లు

### విచారణ వాయిదా వేసిన సర్వోన్నత న్యాయస్థానం..!

ప్రధాన ఎన్నికల కమిషనర్ (CEC), ఎన్నికల కమిషనర్ల నియామకానికి సంబంధించిన చట్టం చెల్లుబాటును సవాల్ చేస్తూ దాఖలు చేసిన పిటిషన్లపై సుప్రీంకోర్టు విచారణను వాయిదా వేసింది. సీఈసీ, ఈసీల నియామక ప్యానెల్‌లో గతంలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సైతం ఉండేవారు. అయితే, కేంద్ర ప్రభుత్వం గతేడాది సీజేఐని తొలగించి.. ఆ స్థానంలో కేంద్ర న్యాయశాఖ మంత్రికి చోటు కల్పిస్తూ.. పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టి.. చట్టాన్ని అమలులోకి తీసుకువచ్చింది. కొత్త చట్టాన్ని సవాల్ చేస్తూ పలువురు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. సీఈసీ, ఈసీల నియామకాలకు వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్లపై ఫిబ్రవరి 19న విచారిస్తామని కోర్టు ప్రకటించింది. పిటిషన్‌పై విచారణ సందర్భంగా ఎన్‌జీఓ తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది ప్రశాంత్ భూషణ్.. జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఎన్ కోటీశ్వర్ సింగ్ ధర్మాసనం ఎదుట వాదనలు వినిపించారు. సీఈసీ, ఈసీల ప్యానెల్ నుంచి సీజేఐని తొలగించి.. ప్రభుత్వ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిందన్నారు. పిటిషన్‌పై అత్యవసరంగా విచారించాల్సిన అవసరం ఉందన్నారు. అయితే, పిటిషనర్ జయ ఠాకూర్ తరఫున



హాజరైన న్యాయవాది వరుణ్ ఠాకూర్ మాట్లాడుతూ.. ఇప్పటికే ప్రభుత్వం కొత్త చట్టం మేరకు నియామకాలు చేపడుతుందని తెలిపారు. నియామకాలను సవాల్ చేసినట్లు పేర్కొన్నారు. దిలా ఉండగా.. ప్రభుత్వ ప్రధాన ఎన్నికల కమిషనర్‌గా జ్ఞానేశ్ కుమార్‌ను నియమించిన విషయం తెలిసిందే. ఆయన గతేడాది సహకార మంత్రిత్వ శాఖలో పని చేస్తూ పదవీ విరమణ చేశారు. సీఈసీ రాజీవ్ కుమార్ మంగళవారం పదవీ విరమణ చేయగా.. బుధవారం భారతదేశ 26వ సీఈసీగా జ్ఞానేశ్ కుమార్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. సీఈసీ నియామకం విషయంలో కేంద్రంపై కాంగ్రెస్ ఆగ్రహం వ్యక్తం చేసింది. చట్టంపై సుప్రీంకోర్టులో సవాల్ చేసిన సమయంలో అర్ధరాత్రి కొత్త సీఈసీని నియమించడంపై మండిపడింది.

# ఎన్టీఆర్ లేకుండానే షూటింగ్ స్టార్ట్ చేయబోతున్న ప్రశాంత్ నీల్!




టాలీవుడ్ అగ్ర కథానాయకుడు యంగ్ టైగర్ ఎన్టీఆర్, కన్నడ స్టార్ దర్శకుడు కేజీఎఫ్, సలార్ చిత్రాల ఫేమ్ ప్రశాంత్ నీల్ కాంబోలో ఒక సినిమా రాబోతున్న విషయం తెలిసిందే. #NTRNeel అనే వర్కింగ్ టైటిల్‌తో రాబోతున్న ఈ సినిమాను పుష్ప 2తో సూపర్ హిట్ అందుకున్న మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తుండగా.. రుక్మిణి వసంత్ కథానాయికగా నటించబోతున్నట్లు సమాచారం. ఇప్పటికే పూజ కార్యక్రమాలు పూర్తిచేసుకున్న ఈ చిత్రం షూటింగ్ ఎప్పుడు స్టార్ట్ చేస్తుందా ఎప్పుడు అప్‌డేట్‌లు వస్తాయా అని అటు అభిమానులతో పాటు ప్రేక్షకులు ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలోనే మూవీ షూటింగ్‌కి సంబంధించి అప్‌డేట్ ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ రేపటినుంచి స్టార్ట్ కాబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. హైదరాబాద్ లోని రామోజీ ఫిలిం సిటీలో జరిగే ఈ షెడ్యూల్‌లో వందలాది మంది జూనియర్ ఆర్టిస్టులు, పోలీస్ అధికారుల పాత్రలతో ఓ భారీ యాక్షన్ సన్నివేశంతో చిత్రీకరణను ప్రారంభిస్తారని తెలుస్తోంది. ఇక ఈ షెడ్యూల్‌లో తారక్ పాల్గొనడం లేదని సమాచారం. మరోవైపు ఈ సినిమా టైటిల్ డ్రాగన్ అనే అనుకుంటున్నట్లు తెలుస్తుంది.

## ప్రభాస్ స్పిరిట్ కోసం
# సందీప్ వంగా కండిషన్స్..!



అగ్ర కథానాయకుడు ప్రభాస్, అర్జున్ రెడ్డి, యానిమల్ చిత్రాల దర్శకుడు సందీప్‌రెడ్డి వంగా కాంబోలో రాబోతున్న భారీ బడ్జెట్ చిత్రం 'స్పిరిట్'(Spirit). దాదాపు రూ. 300 కోట్లకు పైగా బడ్జెట్‌తో రానున్న ఈ మూవీని టీ సిరీస్, భద్రకాళి పిక్చర్స్ నిర్మించనున్నారు. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటున్న ఈ చిత్రం నుంచి అప్‌డేట్స్ కోసం ప్రభాస్ అభిమానులంతా కళ్ళు కాయలు కాచేలా ఎదురుచూస్తున్నారు. అయితే ఈ చిత్రం ఈ ఏడాది సమ్మర్‌లో సెట్స్ మీదకి వెళ్లనున్నట్లు టాక్ నడుస్తుంది. ఇదిలావుంటే ఈ సినిమా కోసం దర్శకుడు సందీప్ వంగా నటినటులందరికి కండిషన్స్ పెట్టబోతున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే రాజమౌళి ఎస్ఎస్ఎంబీ ప్రాజెక్ట్ కోసం చిత్రబృందానికి కండిషన్స్ పెట్టిన విషయం తెలిసిందే. రాజమౌళి సినిమా కంప్లీట్ అయ్యేంతవరకు మూవీకి సంబంధించిన ఎటువంటి అప్‌డేట్‌లను బయటపెట్టడానికి వీల్లేదంటూ బాండ్ కూడా రాయించుకున్నాడు రాజమౌళి. అయితే ఇదే పనిని ఇప్పుడు సందీప్ కూడా చేయబోతున్నట్లు తెలుస్తుంది. ప్రభాస్‌తో తెరకెక్కించబోతున్న సినిమాకి సందీప్ కండిషన్స్ పెట్టబోతున్నట్లు తెలుస్తుంది. ఇందులో భాగంగానే సినిమాలో నటించే నటినటులతో పాటు హీరో హీరోయిన్లకి కూడా ఎటువంటి అప్‌డేట్స్ బయటపెట్టవద్దని బాండ్ రాసుకోబోతున్నట్లు తెలుస్తుంది. అలాగే ఈ సినిమాలో ప్రభాస్ లుక్‌కి సంబంధించి కూడా సందీప్ కండిషన్స్ పెట్టబోతున్నట్లు తెలుస్తుంది. మూవీలో ప్రభాస్ లుక్ కీలకం అని.. ఒకవేళ సినిమా షూటింగ్ మధ్యలో లుక్ మార్చుకున్న సినిమాకి ఎఫెక్ట్ పడుతుందని అందుకనే ఏది మార్చకుండా సినిమా అయ్యేవరకు ప్రభాస్ అలానే ఉండలాని సందీప్ ఆలోచిస్తున్నట్లు సమాచారం.

# సుకుమార్ సినిమా జోనర్ అదేనా?



ప్రస్తుతం రామ్‌చరణ్ విలేజ్ స్పోర్ట్స్ డ్రామాలో నటిస్తున్నారు. బుచ్చిబాబు సానా దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతున్నది. రామ్‌చరణ్ నటిస్తున్న 16వ చిత్రమిది. దీని తర్వాత ఆయన సుకుమార్ డైరెక్షన్‌లో సినిమా చేయబోతున్న విషయం తెలిసిందే. ఈ ప్రాజెక్ట్ సెట్స్‌మీదకు వెళ్లడానికి ఇంకా చాలా సమయ ఉంది. అయితే ఈ సినిమా జోనర్ గురించి సోషల్‌మీడియాలో ఆసక్తికరమైన చర్చ జరుగుతున్నది. 'రంగస్థలం' నుంచి 'పుష్ప' సిరీస్‌లోని రెండు చిత్రాల వరకు సుకుమార్ మాస్ కథలతోనే బాక్సాఫీస్‌ను షేక్ చేశారు. దీంతో రామ్‌చరణ్ సినిమాకు ఆయన మళ్లీ మాస్ కథనే ఎంచుకుంటారా? లేదా కొత్త దారిలో వెళతారా అన్నది అభిమానుల్లో ఉత్కంఠను పెంచుతున్నది. విశ్వసనీయ సమాచారం ప్రకారం న్యూఏజ్ యాక్షన్ డ్రామాగా సుకుమార్ ఈ సినిమాను తెరకెక్కించబోతున్నారని తెలిసింది. ఇందులో రామ్‌చరణ్ మోడరన్ లుక్స్‌తో కనిపిస్తారని, గ్లోబల్ ఆడియెన్స్‌కు చేరువయ్యేలా యాక్షన్, అడ్వెంచర్, రొమాన్స్ అంశాల కలబోతగా సుకుమార్ ఈ సినిమాను తీర్చిదిద్దబోతున్నారని వార్తలు వినిపిస్తున్నాయి. అయితే ఈ విషయంలో నిజమెంతో తెలియాలంటే చిత్ర బృందం నుంచి అధికారిక ప్రకటన రావాల్సిందే. మైత్రీ మూవీ మేకర్స్ ఈ సినిమాను నిర్మించనుంది.

## క్రీడా వార్తలు | SPORTS NEWS




# ఆశా భోస్లే మనవరాలితో..
## స్వరం కలిపిన క్రికెటర్ సిరాజ్

**హైదరాబాద్:** హైదరాబాదీ బౌలర్ మహమ్మద్ సిరాజ్.. ప్రఖ్యాత గాయని ఆశా భోస్లే మనవరాలితో స్వరం కలిపాడు. ఆ ఇద్దరూ కలిసి ఓ పాట పాడారు. ఆశా భోస్లే మనవరాలు జనై.. తన కొత్త మ్యూజిక్ ఆల్బమ్ నుంచి ఓ పాట పాడారు. కెందీ హై అన్న పాటకు .. సిరాజ్ కూడా స్వరం కలిపాడు. ఇద్దరూ ఓ బెడ్‌పై కూర్చుని .. మ్యూజిక్‌ను ఎంజాయ్ చేశారు. సిరాజ్, జనై పాటలు పాడుతున్న వీడియోను ఇన్‌స్టాలో పోస్టు చేశారు. దానికి క్యాప్షన్ కూడా ఇచ్చింది జనై. యూ సింప్లీ ఆర్ ద బెస్ట్ ఎవర్ అని పేర్కొన్నది. ప్రస్తుతం చాంపియన్స్ ట్రోఫీకి దూరంగా ఉన్న సిరాజ్.. ఆ ఖాళీ టైంను సద్వినియోగం చేసుకున్నాడు. ముస్లింల పవిత్ర నగరం మక్కాకు వెళ్లాడు. అక్కడ ఉమ్రా నిర్వహించాడు. ఆ తీర్థయాత్రకు చెందిన ఓ ఫోటోను తన ఇన్‌స్టాలో పోస్టు చేశాడు సిరాజ్. పవిత్ర రంజాన్ మాసం ప్రారంభం కానున్న నేపథ్యంలో అతను మక్కా టూర్ చేశాడు. ఆ ఫోటకు జనై కూడా రియాక్ట్ అయ్యింది. మూడు గుండె ఎమోజీలను పోస్టు చేసింది. నిజానికి సిరాజ్, జనై మధ్య రిలేషన్ ఉన్నట్లు తొలుత రూమర్స్ వచ్చాయి. కానీ ఆ ఊహాగానాలకు చెక్ పెట్టింది జనై. సిరాజ్‌తో ఉన్న తన అనుబంధాన్ని చెప్పేసింది. మేరీ ప్యారే భయ్యా అంటూ పేర్కొన్నది. సిరాజ్‌ను సోదరుడిగా చూస్తున్నట్లు తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో ఆమె చెప్పింది. జనైను బెహనా అంటూ సిరాజ్ కూడా క్యాప్షన్ ఇచ్చాడు.

# దిగొచ్చిన పాక్..
## కరాచీ స్టేడియంపై రెపరెపలాడిని భారత మువ్వన్నెల జెండా

ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ నేటి నుంచి ప్రారంభం కానున్న విషయం తెలిసిందే. ఈ వెంట్ ప్రారంభానికి ముందుకు కరాచీ స్టేడియంపై భారత జాతీయ జెండా రెపరెపలాడింది. చాంపియన్స్ ట్రోఫీకి పాకిస్థాన్ ఆతిథ్యం ఇస్తున్న విషయం తెలిసిందే. ఐసీసీ నిబంధనల ప్రకారం ఏదైనా టోర్నీ జరుగుతున్న సమయంలో.. టోర్నీలో పాల్గొనే జట్లకు సంబంధించిన జెండాలను ఎగుర వేయాల్సి ఉంటుంది. అయితే, నిబంధనలకు విరుద్ధంగా గడాఫీ స్టేడియంలో భారత జెండాను పాకిస్థాన్ విస్మరించింది. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో.. పీసీబీ తీరుపై టీమ్‌ఇండియా అభిమానులు దుమ్మెత్తిపోశారు. దాయాది దేశం కావాలనే ఇలా చేసిందంటూ విమర్శలు చేశారు. మాజీ క్రికెటర్లు, పలువురు రాజకీయ నాయకులు సైతం పాక్ తీరుపై నిరసన వ్యక్తం చేశారు. పాకిస్థాన్ కుట్రపూరితంగా వ్యవహరిస్తోందని ఆరపించారు. ఈ విమర్శలతో దిగొచ్చిన పాక్.. ఎట్టకేలకు కరాచీ స్టేడియంపై భారత మువ్వన్నెల జెండాను ఏర్పాటు చేసి వివాదానికి ముగింపు పలికింది. ఎనిమిదేండ్ల సుదీర్ఘ విరామం తర్వాత



క్రికెట్ అభిమానుల నిరీక్షణకు బుధవారంతో తెర పడనుంది. ప్రతిష్టాత్మక ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీకి బుధవారం నుంచి తెరలేవనుంది. 1996 తర్వాత పాకిస్థాన్‌లో జరుగుతున్న ఈ టోర్నీ నిర్వహణపై యావత్ దేశం భారీ అంచనాలే పెట్టుకుంది. 9వ ఎడిషన్‌గా జరుగబోయే ఈ టోర్నీని ఫిబ్రవరి 19 నుంచి మార్చి 09 దాకా పాకిస్థాన్, దుబాయ్‌లలో నిర్వహించనున్నారు. ఐసీసీ ఈవెంట్ హైబ్రిడ్ మోడల్‌లో జరుగుతున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా భారత్ జట్టు మ్యాచులన్నీ దుబాయిలో ఆడుంది. మిగతా జట్టు మ్యాచ్‌లు పాక్‌లోని కరాచీ, లాహోర్, రావల్పిండిలో జరుగనున్నాయి. బుధవారం ఆతిథ్య పాకిస్థాన్, న్యూజిలాండ్ మధ్య కరాచీ వేదికగా తొలి మ్యాచ్ జరుగనుంది. టోర్నీకి ప్రత్యేక ఆకర్షణ అయిన భారత్, పాకిస్థాన్ మ్యాచ్ ఈనెల 23న దుబాయ్‌లో జరుగుతుంది. మ్యాచ్‌లన్నీ భారత కాలమానం ప్రకారం మధ్యాహ్నం 2:30 గంటలకు మొదలవుతాయి.

### 2 గ్రూపులు.. 8 జట్లు.. 15 మ్యాచ్‌లు


వన్డేలలో ర్యాంకుల ఆధారంగా మొదటి 8 ర్యాంకులు కలిగిన దేశాలు ఆడనున్న ఈ టోర్నీలో జట్లను రెండు గ్రూపులుగా విభజించారు. గ్రూప్-ఏలో పాకిస్థాన్, బంగ్లాదేశ్, భారత్, న్యూజిలాండ్ ఉండగా గ్రూప్-బీలో ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా, అఫ్గానిస్థాన్, ఇంగ్లండ్ ఉన్నాయి. రౌండ్ రాబిన్ ఫార్మాట్‌లో జరుగబోయే ఈ టోర్నీలో భాగంగా గ్రూప్ దశ (మొత్తం 12 మ్యాచ్‌లు)లో ప్రతి జట్టు తమ గ్రూపులోని ఇతర జట్లతో ఒక మ్యాచ్ ఆడుతుంది. 19 నుంచి వచ్చే నెల 02 దాకా గ్రూప్ దశ మ్యాచ్‌లు జరుగనుండగా ఈ దశలో టాప్ -2లో నిలిచిన రెండు జట్లు సెమీస్‌కు అర్హత సాధిస్తాయి. దుబాయ్‌లో తొలి, లాహోర్‌లో రెండో సెమీస్ జరుగుతుంది. ఒకవేళ భారత్ ఫైనల్‌కు చేరితే టైటిల్ పోరు దుబాయ్‌లోనే జరుగుతుంది.

# శుభమన్ గిల్ నెంబర్ వన్ బ్యాటర్.. వన్డేల్లో టాప్ బౌలర్‌గా తీక్షణ



**న్యూఢిల్లీ:** ఐసీసీ మెన్స్ ప్లేయర్ ర్యాంకింగ్స్ రిలీజ్ చేశారు. చాంపియన్స్ ట్రోఫీకి ముందు ఇండియన్ స్టార్.. ఆ లిస్టులో టాప్ నిలిచాడు. రైట్ హ్యాండ్ బ్యాటర్ శుభమన్ గిల్ (Shubman Gill).. వన్డేల్లో నెంబర్ వన్ బ్యాటర్ ర్యాంక్ సాధించాడు. పాకిస్థాన్ బ్యాటర్ బాబర్ ఆజమ్‌ను వెనక్కి నెట్టి గిల్ ఆ ప్లేస్‌ను సొంతం చేసుకున్నాడు. ఇక వన్డేల్లో టాప్ బౌలర్‌గా శ్రీలంక స్పిన్నర్ మహేశ్ తీక్షణ నిలిచాడు. ఆఫ్ఘన్ బౌలర్ రషీద్ ఖాన్‌ను అతను వెనక్కినెట్టేశాడు. చాంపియన్స్ ట్రోఫీ ప్రారంభం కావడానికి ముందు.. ఐసీసీ తాజా వన్డే ర్యాంక్ లిస్టును రిలీజ్ చేసింది. వన్డే క్రికెట్లో శుభమన్ గిల్ నెంబర్ వన్ ర్యాంక్‌లో నిలవడం ఇది రెండోసారి. 2023 ఐసీసీ వరల్డ్‌కప్ సమయంలోనూ.. బాబర్‌ను దాటేసి గిల్ ఆ ర్యాంక్‌ను పొందాడు. గిల్ ప్రస్తుతం టాప్ ఫామ్‌లో ఉన్నాడు. ఇంగ్లండ్‌తో అహ్మదాబాద్‌లో జరిగిన మ్యాచ్‌లో సెంచరీ కొట్టాడు. ఇండియన్ బ్యాటర్ రోహిత్ శర్మ మూడవ స్థానంలో ఉన్నాడు. అయిదో స్థానికి కివీస్ ప్లేయర్ డారెల్ మిచెల్ చేరుకున్నాడు. టాప్ టెన్ ర్యాంకులో లంక బ్యాటర్ అసలంక కూడా చేరుకున్నాడు. బౌలర్ ర్యాంకింగ్స్‌లో లంక స్పిన్నర్ తీక్షణ దూసుకెళ్తున్నాడు. ఇటీవల ఆస్ట్రేలియాతో ముగిసిన సిరీస్‌లోనూ అతను రాణించాడు. అయితే చాంపియన్స్ ట్రోఫీలో ఆ జట్టు పాల్గొనడం లేదు. కానీ ఇటీవల ఫామ్‌తో అతను అగ్రస్థానాన్ని కైవసం చేసుకున్నాడు. రెండో స్థానంలో ఆఫ్ఘన్ స్పిన్నర్ రిజ్వాన్ నిలిచాడు. నాలుగో స్థానంలో కుల్దీప్ యాదవ్, ఆరో స్థానంలో కేశవ్ మహారాజ్, ఏడో స్థానంలో మిచెల్ సాంట్నర్ ఉన్నారు. ఆఫ్ఘనిస్తాన్ ప్లేయర్ మహమ్మద్ నబీ .. వన్డే ఆల్‌రౌండర్ ర్యాంకుల్లో ఫస్ట్ ప్లేస్‌లో ఉన్నాడు. టాప్ టెన్‌లోకి సాంట్నర్ వచ్చేశాడు.

## చాంపియన్స్ ట్రోఫీలో అరుదైన ఘనత సాధించేందుకు
# రెడీ అయిన విరాట్ కోహ్లీ..!



ఛాంపియన్స్ ట్రోఫీలో అత్యధిక పరుగులు చేసిన రికార్డు వెస్టిండీస్ దిగ్గజ బ్యాట్స్‌మన్ క్రిస్ గేల్ పేరిట ఉన్నది. ఈ టోర్నీలో 17 మ్యాచుల్లో 52.73 సగటుతో 88.77 స్ట్రయిక్ రేట్‌తో 791 పరుగులు చేశాడు. ఇందులో మూడు సెంచరీలు, ఒక హాఫ్ సెంచరీ ఉంది. గేల్ రికార్డును కోహ్లీ బద్దలు కొట్టే అవకాశం ఉంది. విరాట్ చాంపియన్స్ ట్రోఫీలో 13 మ్యాచుల్లో 88.16 సగటు, 92.32 స్ట్రయిక్ రేట్‌తో 529 పరుగులు చేశాడు. ఇందులో ఐదు హాఫ్ సెంచరీలున్నాయి. ఈ టోర్నమెంట్‌లో కోహ్లీ అత్యధిక వ్యక్తిగత స్కోరు 96 నాటౌట్. 2017లో బంగ్లాదేశ్‌పై ఈ స్కోర్‌ను చేయగలిగాడు. పాకిస్థాన్‌పై 81 నాటౌట్, దక్షిణాఫ్రికాపై 76 నాటౌట్‌గా నిలిచాడు. గేల్ రికార్డుకు కోహ్లీ ఇంకా 263 పరుగుల దూరంలో ఉన్నాడు. ఈ పరుగులు చేస్తే.. ఛాంపియన్స్ ట్రోఫీలో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా నిలుస్తాడు. క్రిస్ గేల్ 791 (17 మ్యాచులు), మహేలా జయవర్ధనే 742 (22), శిఖర్ ధావన్ 701 (10), కుమార్ సంగక్కర 683 (22), సౌరవ్ గంగూలీ 665 (13), జాక్వెస్ కల్లిస్ 653 (17), రాహుల్ ద్రవిడ్ 627 (19), రికీ పాంటింగ్ 593 (18), శివ్ నారాయణ్ చందర్‌పాల్ 587 (16), సనత్ జయసూర్య 536 (20), విరాట్ కోహ్లీ 529 (13) పరుగులు చేశాడు. కోహ్లీ కొంతకాలంగా ఫామ్ లేమితో ఇబ్బందులుపడుతున్నాడు. ఆస్ట్రేలియాతో జరిగిన బోర్డర్‌గవాస్కర్ ట్రోఫీలో ఆకట్టుకోలేకపోయాడు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY KANDI RAMACHANDRA REDDY, printed at SRI MATHA PRINTERS, H.NO.1-1-562/1, GANDHI NAGAR, HYDERABAD. Telangana- 500020, PUBLISHED AT 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana- 500034. RNI NO : APTEL/2003/09316. PH NO : 7436939999, Email : mahaapatrika@gmail.com